# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 04, జూన్ 2024 16 పేజీలు









# అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే

16 పేజీలో

- నేడే లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్
- ముగ్గురిలో విజయం ఎవర్ని వరిస్తుందో

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

దేశం మొత్తం ఎదురుచూస్తున్న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజు రానే వచ్చింది. ఈ రోజు జరుగబోయే కౌంటింగ్‌లో అభ్యర్థుల భవితవ్యాలు తేలనున్నాయి. మహబూబాబాద్



# లెక్కల్లో లక్కెవరికో ?

నేడే లోక్‌సభ ఓట్ల లెక్కింపు

- అభ్యర్థులో టెన్షన్..టెన్షన్
- ఓటరు తీర్పుపై ఉత్కంఠ
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- ఎగ్జిట్ పోల్‌పై పోస్ట్‌మార్టం
- వరంగల్ ఎంపీకి ఏనుమాముల మార్కెట్‌లో ఓట్ల లెక్కింపు ఉదయ 8 గంటల నుంచి ప్రారంభం

ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు


వివరాలు 2 లో..



- ఉదయ 8 గంటల నుంచి ప్రారంభం
- 123 టెబుళ్లు..127 రౌండ్లు
- 400 మంది పోలీసులతో బందోబస్తు
- ఉమ్మడి జిల్లాలో జోరుగా ఎన్నికల పందేలు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**


సార్వత్రిక ఎన్నికల సమరం అఖరి ఘట్టానికి చేరుకుంది. 20 రోజుల ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. దేశవ్యాప్తంగా అన్ని లోక్‌సభ ఎన్నికలు పూర్తికావడంతో ఈనెల 4వ తేదీన ఓట్లను లెక్కించు నున్నారు. గత నెల 13వ తేదీన వరంగల్, మహబూబాబాద్ పార్ల మెంట్‌కు ఎన్నికలు నిర్వహించారు. వరంగల్ లోక్‌సభ పరిధిలో 68.29 శాతం ఓటింగ్ నమోదు కాగా, మహ బూబాబాద్ పరిధిలో 71.85 శాతం పోలింగ్ జరిగింది. ఎన్నికలు పూర్తికాగానే వరంగల్‌కు సంబంధించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను వరంగల్ ఎనుమాముల మార్కెట్ గోదాములో భద్రపరచగా, మహబూబాబాద్‌కు చెందిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను స్థానిక తెలంగాణ వెల్ఫేర్ గురుకుల కళా శాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. కాగా, హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరి



| వరంగల్ నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | లెక్కించాల్సిన ఓట్లు | టేబుళ్లు | రౌండ్లు |
|---|---|---|---|---|
| స్టేషన్ ఘన్‌పూర్ (ఎస్సీ) | 290 | 2,00,158 | 17 | 18 |
| పాలకుర్తి | 294 | 1,82,515 | 17 | 18 |
| పరకాల | 239 | 1,70,916 | 14 | 18 |
| వరంగల్ పశ్చిమ | 244 | 1,49,320 | 14 | 18 |
| వరంగల్ తూర్పు | 230 | 1,68,234 | 14 | 17 |
| వర్ధన్నపేట | 278 | 1,97,763 | 16 | 18 |
| భూపాలపల్లి | 317 | 1,87,395 | 18 | 18 |

# ఓరుగల్లు లోక్‌సభ బాద్‌షా ఎవరో

- నేడే కౌంటింగ్, సర్వం సిద్ధం,
- సర్వత్రా ఉత్కంఠత
- అభ్యర్థుల్లో టెన్షన్... టెన్షన్..!



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

నేడే లోక్‌సభ ఎన్నిల కౌంటింగ్ ప్రారంభం కానుంది. ప్రాధాన పార్టీలైన అధికార కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠత నెలకొంది. ఓరుగల్లు లోక్‌సభ ప్రధాన పార్టీలకు సవాళుగా మారగా అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా పోటాపోటి ప్రచారం నిర్వహించిన విషయం విధీతమే. ప్రధాన పార్టీల నేతలు ఎవరికి వారే. తమ అభ్యర్థి గెలుస్తాడనే దీమా వ్యక్తిం చేస్తున్నప్పటికి పార్టీలో సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. అభ్యర్థులు సైతం ఎవరికి వారే పైకి చెబుతున్నప్పటికి అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. మరోకొన్ని గంటల్లో ఓరుగల్లు లోక్ సభ బాద్‌షా ఎవరో తేలనుంది. లోక్‌సభ కౌంటింగ్‌కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం నుండి కౌంటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వరకే ఫలితాలు వెలువడనున్నాయి. పోలీసు

2లో



# సాగుకు సన్నద్ధం

16 పేజీలో

- వేసవి దుక్కులు దున్నుతున్న రైతులు
- ఎరువులు, విత్తనాలు సిద్ధం చేస్తున్న అధికారులు



1.8లక్షల ఎకరాల్లో వరి, పత్తి పంటలు

**మరిపెడ, ప్రభాతవార్త**

మండలంలో పంటల సాగుకు అన్నదాతలు సిద్ధమవు తున్నారు. వారం రోజులుగా పొలం పనుల్లో రైతులు నిమగ్న మయ్యారు. వేసవి దుక్కులు దున్నడం, సేంద్రియ ఎరువులు పొలాల్లో చల్లడం వంటి పనులు చేసు కుంటున్నారు. మండ లంలో వర్షపు నీరు, చెరువుల మీద ఆధారపడి రైతన్నలు పంటలు సాగుచేస్తారు. ఇటీవల వేసవిలో దంచికొట్టడంతో మండలంలోని బావులు, చెరువులు ఒట్టిపోయాయి. సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే జలకళ సంతరించు కోను న్నాయి. ఇప్పటికే రైతన్నలు ఏఏ పంటలు సాగు చేస్తారు..? ఎంత మేర విత్తనాలు, ఎరువులు అవస రమవుతాయి..? తదితర అంశాలతో వ్యవసాయ అధికారులు వానాకాలం సాగుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. వాతావరణ శాఖ జూన్ 4నుండి నైరుతి ఋతుపవనాలు వస్తాయని తెలుపడంతో దీనికి తోడు జూన్ 8న వచ్చే మృగశిర కార్తె తర్వాత వానలు కురుస్తాయని అన్నదాతల విశ్వాసం. దీంతో మండల వ్యాప్తంగా

# లెక్కలో లక్కెవరికో ?

**మొదటి పేజి తరువాయి :**

వైపు మొగ్గు చూపారో అనే ఉత్కంఠకు మంగళవారం సాయంత్రం తెరపడనుంది.

**తొలుత పోస్టల్ బ్యాలెట్..**

పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ సర్వీస్ ఓట్లను తొలుత లెక్కిస్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 14 టెబుళ్లపై రెండు రౌండ్లలో లెక్కించ నున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 12,521 ఓట్లు, హోం ఓటింగ్ ద్వారా



1,718 ఓట్లు పోలైయినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కచ్చితత్వంతో కూడిన ఫలితాలు వెలువడ్డాయో లేదో తెలుసుకునేందుకు ఒక్కో నియోజకవర్గాంలోని వీవీప్యాట్ల నుంచి ర్యాండమ్ ఎంపిక చేస్తారు. ఈవీఎంల ఓట్ల వివరాలు, వీవీ ప్యాట్లలోని ఓట్ల సంఖ్యలో తేడాలుంటే..వీవీ ప్యాట్లలోని ఓట్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు.

**వరంగల్ తూర్పుతో కౌంటింగ్ ప్రారంభం..**



వరంగల్ నియోజకవర్గంలో పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లెక్కింపు మొదట ప్రారంభిస్తారు. మొత్తం 124 టేబుళ్లపై, 127 రౌండ్లలో ఓట్లను లెక్కిస్తారు. ఒక్కో రౌండ్ 10 నుంచి 15 నిమిషాలు పడుతాయి. ఒక్కో నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల్లోని టేబుళ్ల వద్ద అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ సూపర్‌వైజర్, సహాయ సూపర్‌వైజర్ ఓట్ల లెక్కింపు చేపడుతారు.

**భారీ బందోబస్తు..**

లెక్కింపు కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



వివిధ పోలీస్ విభాగాలకు చెందిన 400 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. స్టాంగ్‌రూమ్‌ల వద్ద సీఐపీఎఫ్ భద్రతా సిబ్బందితో పాటు రాష్ట్ర సాయుధ సిబ్బంది, ఏఆర్ సివిల్ ఫోర్స్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా జరిగేందుకు ఎనుమాముల మార్కెట్‌లోని లెక్కింపు కేంద్రాల్లో, చుట్టు పక్కల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

**మూడంచెలా భద్రత..(బాక్స్)**

వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు మూడంచెలా భద్రత ఏర్పాటు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సోమవారం ఎనుమాముల మార్కెట్ యార్డులో జరుగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను డీసీపీ రవీంద్ర, అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, సంధ్యారాణి, డీఆర్ఓ శ్రీనివాస్‌తో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. 4వ తేదీ ఉదయం



6గంటలకు ఎన్నికల కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలో తుది ర్యాన్డమైజేషన్ నిర్వహించి ఆయా కౌంటింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఎన్నికల కమిష నర్ రౌండ్ వారిగా ఎన్‌కోర్‌లో ఫలితాలు అప్లోడ్ చేసే విధంగా చర్యలు ఎన్‌కోర్ సిబ్బందికి, ఐటీ సిబ్బందికి శిక్షణ ఇచ్చి సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.

**గెలచేదెవరో ?**

లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారన్న ఉత్కంఠకు మరి కొద్ది గంటల్లో తెరపడనుంది. వరంగల్, మహబూబాబాద్ ఎంపీ ఎన్నికలు ఫలితాలు మంగళవారం వెలవడనున్నాయి. అయితే ఈ రెండు



ఎంపీ నియోజకవర్గాల్లో త్రీముఖ పోటీ నెలకొంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో అభ్యర్థులో టెన్షన్ నెలకొంది. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు ప్రకటించారు. అయితే వరంగల్ ఎంపీ స్థానంలో మాత్రం ఎగ్జిట్ పోల్స్ అస్పష్టంగా ప్రకటించారు. కొన్ని కాంగ్రెస్ గెలుస్తుందని, మరికోని బీజేపీ గెలుస్తుందని తెలిపాయి. కానీ, సీ ప్యాక్ సంస్థ వరంగల్, మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ గెలుస్తుందని ప్రక టించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన ఫలితాలతో అభ్యర్థులు, నేతల్లో ఉత్కంఠ నెలకొంది.




**కాయ్ రాజా కాయ్.. ?**

వరంగల్, మహబూబాబాద్ ఎంపీ ఎన్నికల ఫలితాలపై పందేలు జోరందుకున్నాయి. కాయ్ రాజా కాయ్ అంటూ ఆయా అభ్యర్థుల విజయావకాశాలపై పందెంరాయుళ్లు, ఔత్సాహికులు రూ. లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. అలాగే కేంద్రంలో ఏ పార్టీకి అధికారంలోకి వస్తుంది?.. రాష్ట్రంలో ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయి ? అభ్యర్థులకు వచ్చే మెజారిటీ ఎంత? వంటి అంశాలపై ఉమ్మడి జిల్లాలో పందేలు కాస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఐపీఎల్ మ్యాచ్‌లో ముగియడంతో పెద్ద ఎత్తున్న బెట్టింగ్ రాయుళ్లు ఇప్పుడు ఎన్నికల పందేలు కాస్తున్నారని సమాచారం.

## కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఆదాయం కోటి 51,38 లక్షలు

*మల్యాల, ప్రభాత వార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో గత నెల 30 నుండి జూన్ 2 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా గతంలో కంటే ఆదాయం పెరిగింది. గత సంవత్సరం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కోటి 30 లక్షల 43525 ఆదాయం రాగా, ఈసారి అదనంగా 20 లక్షల 64965 ఆదాయం పెరిగినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు దీక్ష విరమణ టికెట్ల ద్వారా 31 లక్షల 9వేల 700, శీఘ్రు దర్శనం టికెట్ల ద్వారా 21 లక్షల 77,500, కేశఖండనం ద్వారా 9 లక్షల 76150, లడ్డు ప్రసాదం అమ్మకాల ద్వారా 76 లక్షల 42 వేలు, పులిహోర ప్రసాదం అమ్మకం ద్వారా 12 లక్షల 33140 మొత్తం ఒక కోటి 51 లక్షల 38490 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం రామకృష్ణపూర్ గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు టీం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అప్పని హరీష్ ఆధ్వర్యంలో సోమవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధీ కూలీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ... హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారని, అధికారం చేపట్టాక బంగారు తెలంగాణకి బాటలు వేసిన మహోనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో చోరీ

### వెండి ఆభరణాల అపహరణ

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని తాటివనంలో గల ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు వేసి ఉన్న అందులోని రూ. 6వేల విలువ గల వెండి ఆభరణాలను అపహరించుకోని పోయినట్లు గౌడ సంఘం పెద్దలు పంజాల సతీష్, రాపర్తి శ్రీనివాస్, రాపర్తి కొండాల్, దూలం శ్రీనివాస్ లు తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించినట్లు తెలిపారు.

## హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ కు యూనియన్ల స్వాగతం

*పాలకుర్తి, ప్రభాత వార్త:*

కొత్తగా కేశోరం సిమెంట్ కంపెనీ హెచ్‌ఆర్ అండ్ ఐఆర్ ప్రెసిడెంట్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన పార్థసారథికి బసంత్ నగర్ కు చెందిన గుర్తింపు కార్మిక సంఘం అసంఘిటిత కార్మిక సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారి బదిలీ కావడంతో కర్ణాటక రాష్ట్రంలోని సేడం సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పార్థసారధి కేశోరం సిమెంట్ కంపెనీకి వచ్చారు.

## న్యాయం కోరుతూ మృతుడి బంధువులు ధర్నా

### గోరంటాల ప్రధాన రహదారిపై బైఠాయింపు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

న్యాయం కోరుతూ మృతుడి బంధువులు రోడ్డెక్కారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో టీ తాగుతూ సైకిల్‌పై రోడ్డు దాటుతున్న గొల్లపల్లి ఎల్లయ్య (70) ని కారు ఢీకొట్టగా తీవ్ర గాయాలయి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిర్వహించడంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరి, మృతికి కారణమైన వారి నుండి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి బంధువులు సోమవారం కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిలోని గోరంటాల స్టేజీపై ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించారు. పోస్టుమార్టం నిర్వహించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు, మృతదేహాన్ని గ్రామానికి రాకుండా ఆపుతున్నారని పోలీసుల వైఖరిపై కుటుంభికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతదేహం వచ్చి న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి లేచేది లేదని కుటుంభికులు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఆందోళన చేస్తున్న వారికి ఎంత నచ్చచెప్పినప్పటకి వినిపించుకోక రోడ్డుపై భీష్మించి కూర్చున్నారు. దాదాపు రెండు గంటల పాటు రోడ్డుపై ధర్నా-రాస్తారోకో నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలి పోయాయి. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎస్సై రామ్మోహన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబానికి



పూర్తి సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

కొత్తగూడ జూన్ 3 ప్రభాతవార్త

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, తహాశీల్ధార్ రమాదేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఏఓ ఉదయ్ కుమార్, ఎస్సై దిలీప్‌లతో కలిసి తనికీ చేశారు. ఫర్టిలైజర్ షాపులకు సంబంధించిన లాట్ నెంబర్లను పరిశీలించారు. స్టాక్ మరియు సేలింగ్ షాపు నిర్వాహకులు మెయింటైన్ చేసే తదితర అన్ని బుక్కులను పరిశీలంచి, ధరల పట్టికలు ఉండాలని, రైతు కొనుగోలు చేసే విత్తనాలకు రశీదు ఆవ్వాలని షాపు యజమాన్లకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించి నట్లైతే వారిపై పీడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందనని హెచ్చరించారు.






## బస్టాండ్ సెంటర్‌లోని సెల్‌షాపులో చోరీ

గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త



గూడూరు బస్టాండ్ సెంటర్‌లోని మడిగల్లో నిర్వహిస్తున్న ఓ సెల్ రిపేర్ దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. దుకాణ యజమాని గూడూరుకు చెందిన పాపని రమేష్ హనుమాన్ దీక్ష విరమణ కొరకు ఈనెల 1న భద్రాచలం వెళ్లి సోమవారం ఇంటికి తిరిగొచ్చాడు. సోమవారం ఉదయం యదావిధిగా తన దుకాణం తెరిచేందుకు వెళ్లగా దుకాణంలో చోరీ జరిగినట్లు గుర్తించానని రమేష్ విలేకరులకు తెలిపారు. కొంత నగదుతో పాటు 12 మొబైల్స్ (మరమ్మతులకు ఉంచినవి) చోరీకి గురయ్యాయని, దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా దుకాణాన్ని సందర్శించి విచారణ జరిపారని, దీనిపై చర్యలు చేపడతామని తెలిపారని రమేష్ చెప్పాడు. ఇదిలా ఉండగా అదేరాత్రి బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న గుండెంగ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్రవాహనం కూడా చోరీకి గురైనట్లు తెలిసింది. సదరు భాధితుడు కూడా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## ప్రజల పక్షపాతి పార్థసారధి

కేసముద్రం, జూన్ 3, ప్రభాతవార్త



పేదల పక్షపాతిగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తుదిశ్వాస వరకు ఉద్యమించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పార్థసారధి అని సిపిఐ మండల కార్యదర్శి చోప్పరి శేఖర్ అన్నారు. పార్థసారథి 10వ వర్థంతిని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మండలంలో నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్థసారధి (ఖన్నన్న) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోరుకొండపల్లి గ్రామంలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన పార్థసారధి బలహీన వర్గాలకోసం నిత్యం అలుపెరుగని పోరాటం చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్, సాయిచరణ్, దాసరి లింగస్వామి పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిని సమీక్షించిన డిఇఓ

కేసముద్రం, జూన్ 3, ప్రభాతవార్త



మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించిన పాఠశాలల్లో కొనసాగుతున్న పనుల పురోగతిని మానుకోట డిఇఓ రామారావు సోమవారం పరిశీలించారు. మండలంలోని ఎన్టీఆర్ నగర్, ఉప్పరపల్లి, నర్సింగాపురం, కోమటిపల్లి, విలేజి కేసముద్రం పాఠశాలలను సందర్శించిన డిఇఓ జిల్లా పాఠ్య పుస్తకాల గోదాములను పరిశీలించారు. ఆదర్శ పాఠశాలల హెచ్ఎంలు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు నిర్ధేశిత గడువులోగా పూర్తి చేసేలా చూసుకోవాలన్నారు. డిఇఓ వెంట ప్రత్యేకాధికారి శ్రీనాధ్, మందుల శ్రీరాములు, కొత్త జగన్మోహన్‌రెడ్డి, విత్తనాల సుధాకర్, మానస, షేక్ ఖాదర్ ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం,పటిక పట్టివేత

### వాహనం సీజ్,వ్యక్తి అరెస్ట్

తొర్రూరు,జూన్ 03,ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న బెల్లం,పటిక పట్టుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై తిరుపతి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్వనీయ సమాచారం మేరకు తొర్రూరు మండల కేంద్రంలోని వెలికట్ట సమీపంలో మునుకుంట్ల నరేష్ కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన వ్యక్తి తన అశోక్ లేలాండ్ (టిఎస్08యుజె0433) వాహనంలో 3500కిలోల బెల్లం,150 కిలోల పటిక,15 లీటర్ల నాటుసారాయి తరలిస్తుండగా అతని పట్టుకొని అరెస్ట్ చెయడం జరిగిందని తెలిపారు. నిందితుని విచారించాగా సారాయి తయారు చేయడానికి బెల్లం,పటిక సరఫరా చేస్తానని స్వయంగా ఒప్పుకున్నాడని తెలిపారు. అతని దగ్గరి నుండి ఒక మొబైల్ ఫోన్ అశోక్ లెలాండ్ వాహనం స్వాధినం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల తనిఖీ

గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త



మండలంలోని గూడూరు, గాజులగట్టు మనగ్రోమోర్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను వ్యవసాయశాఖ అధికారులు సోమవారం తనిఖీ చేసారు. గూడూరులోని మన గ్రోమోర్ కేంద్రాన్ని ఎడిఎ లక్ష్మీనారాయణతో కలిసి సందర్శించినట్లు మండల వ్యవసాయాధికారి రాకేష్ తెలిపారు. ఆ కేంద్రంలో ఉన్న స్టాకును పరిశీలించి పలు సూచనలు చేసారు. ఇతర విత్తనాల షాపులను కూడా కొన్నింటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని గాజులగట్టు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కూడా ఎఓ రాకేష్ సోమవారం మధ్యాహ్నం సందర్శించి రికార్డులు, విత్తనాల స్టాకును పరిశీలించారు.

## భారీ వర్షానికి లేచిన ఇంటి పైకప్పులు

కేసముద్రం, జూన్ 3, ప్రభాతవార్త



కేసముద్రం మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు లక్ష్మీనగర్‌కు చెందిన కోడి మంగమ్మ ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హరీష్‌నాయక్ ఆమెకు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో ఆవుపేయ మృతి

మరిపెడ,జూన్3,ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు ఆవుపేయకు విద్యుత్ తీగలు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని చింతలగడ్డతండ గ్రామపంచాయతీలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుని కథనం ప్రకారం తండాకు చెందిన బానోత్ రవి తనకున్న ఆవుపేయను మేతకోసం వదిలిపెట్టగా ఆవుపేయ మేస్తూ మేస్తూ పొలంగట్టు ప్రక్కన ట్రాన్స్‌ఫార్మర్ కిందకు ఉండడంతో ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. దీని విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# పేద బిడ్డకు పెద్ద కష్టం

**-కాలేయ సమస్యతో పసి బాలుడు**

**-ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు**

మల్హార్ రావు, జూన్ 3, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బుట్టి శ్యామల రాజకుమార్ దంపతులకు ఏడు నెలల క్రితం బాలుడు జన్మించాడు. దీంతో ఆ దంపతులు ఎంతో సంతోషంగా హర్షిత్ కుమార్ గా పేరు పెట్టుకొని సంతోషపడ్డారు. కానీ ఆ దంపతులకు సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. నెల వ్యవధిలోనే బాలుడు తరచుగా అనారోగ్యం పాలవడంతో వరకాల, హనుమకొండ, మంచిర్యాల లాంటి పట్టణాలకు ఆసుపత్రికి తీసుకెళ్లిన లాభం లేకపోవడంతో ఇటీవల హైదరాబాదులోనే ఒక కార్పోరేటర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు



అక్కడ బాలుని పరీక్షించిన వైద్యులు బాలుడు కాలయ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నాడని కాలేయ మార్చడి తప్పనిసరి అని దానికి 30 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కూలీ నాలి చేసుకొని జీవించే తల్లిదండ్రులకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో దయగల మహారాజులు, దాతలు ముందుకొచ్చి తన బిడ్డ ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు శ్యామల రాజకుమార్ వేడుకున్నారు. 6304441688 నెంబర్ కు ఫోన్ పే చేయగలరని చేతులు జోడించి వేడుకున్నారు.




## పాలిసెట్ స్టేట్ 58 ర్యాంకు సాధించిన శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థి

**-విద్యార్థిని అభినందించిన డైరెక్టర్లు రవి, కరస్పాండెంట్ భానుచందర్**

మల్హార్ రావు, జూన్ 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టీఎస్ పాలిసెట్-2024 పరీక్ష ఫలితాలు తెలంగాణ ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ ఫలితాలలో గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థి ఇ.సాయిచరణ్ ఎంపీసీ స్ట్రీమ్‌లో స్టేట్ 58 ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. తెలంగాణ రాష్ట్ర 58వ ర్యాంకు సాధించిన విద్యార్థి సాయిచరణ్ ను శ్రీ నారాయణ పాఠశాల డైరెక్టర్ ఎన్ రవి, కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి పాఠశాల ఉపాధ్యాయుల బృందం పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ...శ్రీ నారాయణ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని సందర్భంగా గుర్తు చేశారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త



చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ లో విద్యను అభ్యసించిన 2007-2008 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 34 ఏళ్ల అనంతరం 52 మంది విద్యార్థులు కలిసి విద్యార్థి దశలోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని వివిధ హోదాల్లో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ ను, అప్పటి ఉపాధ్యాయులు రజిత, కృష్ణమూర్తి, బిక్షపతి, రాజమౌళి, ఎండి సోఫి లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలకు డిజిటల్ క్లాస్ నిర్వహణకు ప్రొజెక్టర్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ పాఠశాలలో ఈ ఏడాది నుండి ఐఐటి క్లాసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో చదివి ఉన్నత హోదాల్లో పూర్వ విద్యార్థులు స్థిరపడడం గర్వంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు అల్లం మౌనిక, గాజె శ్రావణి, అల్వాల శృతి తో పాటు 52 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన మెపా నాయకుడు

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుడు మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమ కారులకు తగిన న్యాయం చేయాలని, అలాగే ఉద్యమ బిడ్డలకు ప్రతి నెల పెన్షన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు సూనుకూలంగా స్పందించి యోగక్షేమాలు అడిగినట్లు తెలిపారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రాయ్‌పోటో అన్నమయ్య వాస్తవ్యులు ఎం.సుబ్రహ్మణం జయంతి దంపతులు రూ.50వేలు, వివిధ శాశ్వత పూజల నిమిత్తం రూ.50వేలు మొత్తం రూ.1లక్ష విరాళం సమర్పించారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరాజుకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు దాతలకు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. శ్రీస్వామి వారి ప్రసాదం, పట్టువస్త్రాలను సమర్పించారు.

## జ్యూట్ బ్యాగ్‌ల తయారిపై శిక్షణ

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా జ్యూట్ బ్యాగ్స్ తయారిపై ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిడివో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట మూడు మండలాల నుండి జూట్ బ్యాగ్స్ తయారికి శిక్షణ, ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 25మంది మహిళలు హాజరయ్యారు. ఈ శిక్షణ కాలం మొత్తం 13 రోజుల ఉంటుందని ట్రైనర్స్ సభ్యులకు చెప్పటం జరిగింది. కావున క్రమం తప్పకుండా ప్రతి రోజు శిక్షణకు హాజరు కావాలని చెప్పారు. టీ, వాటర్, భోజనం వసతి ప్రతి రోజు కల్పిస్తామని, ఈ శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరికి రోజుకు 300 రూపాయల చొప్పున స్టయిఫండ్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం అంజలి, ఏపీఎం కే.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రికూట దేవాలయంలో చోరీ

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండల కేంద్రంలోని త్రికూట దేవాలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని శ్రీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారు వినాయక ఆలయం వెంకటేశ్వర ఆలయం ఒకే చోట ఉన్నాయి. సుమారు పది గంటల సమయంలో వర్షం పడుతుండగా ఆలయంలోకి చొరబడ్డ ఆగంతకులు డ్రిల్స్ కు వేసి ఉన్న తాలాలను గుణపం సహాయంతో పలగొట్టి హుండీలోని నగదును దోచుకువెళ్లారు. రోజువారి విధుల్లో భాగంగా ఆలయ అర్చకుడు గుడికి వచ్చి చూడగా చోరీకి గురైన విషం తెలుసుకొని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపాడు. కమిటీ సభ్యులు వచ్చి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు ఆయలంలోని ససీ టీవీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజీలో ఇరువురు వ్యక్తులు దొపిడీకి పాల్పడినట్లు వెల్లడైంది. దీంతో క్లూస్ టీంకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఆలయంలో అణువణువూ తణికీ చేశారు. కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు సిఐ రాజువర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కొయ్యూరులో ఘనంగా సిర్రాజుల జాతర

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలం కొయ్యూరులో ఇర్పా వారి ఇలవేల్పు సిర్రాజుల జాతర సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. గిరిజనులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ జాతర మహోత్సవం మూడు రోజులపాటు జరగనుంది. జాతర మహోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి ఆదివాసీలు చుట్టు పక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. జాతర మహోత్సవంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా లేకుండా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేసారు.

## కూలిన చెట్లను తొలగించిన పోలీసులు

**-పోలీసుల సేవలను కొనియాడిన ప్రజలు**

చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త



మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివాన భీభత్సానికి పలు గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు కూలి రోడ్లపై పడ్డాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఇతర దారులను ఎంచుకొని వెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల కష్టాలను తెలుసుకున్న చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి రోడ్డుపై పడిన చెట్లను జెసిబిల సహాయంతో తొలగించారు. మండలంలోని కొత్తపేట, చల్లగరిగ గ్రామాల మధ్య సుమారు 15 చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి.ఎస్ఐ శ్రావణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్లపై పడిన చెట్లను తొలగించి రెండు గ్రామాల మధ్య రాకపోకలు సుగమం చేశారు. దీంతో రెండు గ్రామాల ప్రజలు పోలీసులు సేవలను కొనియాడుతూ వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైనందున ప్రజలు కూలిపోయే స్థితిలో ఉన్న చెట్ల క్రింద ఉండరాదని, అలాగే తడిసిన విద్యుత్ స్తంభాలను తాకరాదని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ లాల్ సింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లగొమ్మూరు-2 సెంటర్‌లో టీహెచ్ఆర్, భేటీ జన్మదినావో

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని తాళ్లగొమ్మూరు-2 సెంటర్‌లో టీహెచ్ఆర్, భేటీ జన్మదినావో కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐసిడిఎస్ సిడిపిఓ ప్రమీల, సూపర్వైజర్ సక్కుబాయి, సఖి టీమ్ రూప, అంగన్వాడీ టీచర్, ఆయా కృష్ణవేణి, సావిత్రి, గ్రామస్తులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన సంపూర్ణ గీతాన్ని ఆమోదించాలి

**-మందకృష్ణ మాదిగ**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

జూన్ 2వ తేదిన ఆమోదించిన గీతాన్ని తెలంగాణ సమాజం ఆమోదించదని ప్రజల గుండెల్లో నిలిచిన సంపూర్ణ గీతాన్ని ఆమోదించాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా పల్లా రవీందర్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదిన ఆమోదించిన ఆ గీతాన్ని తెలంగాణ సమాజం ఆమోదించదని ప్రజల గుండెల్లో నిలిచిన సంపూర్ణ గీతాన్ని ఆమోదించాలని, రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో లేడు కాబట్టే రాష్ట్ర అవతరణ వేడుకల్లో తన గురించి చెప్పుకోలేకపోయాడన్నారు. రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ తోరణాన్ని ఎందుకు తొలగిస్తున్నారన్నారు. చార్మినార్ మన వారసత్వ సంపద కదా, సమ్మక్కను సారక్కను చంపింది కాకతీయ రాజులే అయితే గిరిజనులను పొట్టన పెట్టుకున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు.



కాకతీయులు ప్రస్థావన రాష్ట్ర జీవితంలో ఎందుకన్నారు. కళాతోరణం గొప్ప వారసత్వ సంపద మనం తీసుకుంటున్నాం. అందెశ్రీ రాసిన గీతాన్ని మార్చి సారం లేకుండా చేశారన్నారు. సమ్మక్క, సారక్క, కొమురం భీమ్ పేర్లను తొలగించారు. మంత్రి సీతక్క ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. కంచర్ల గోపన్నతో సహా కవులు పేర్లు కొత్త గీతంలో ఎక్కడన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మాట విని అందెశ్రీ తన గౌరవాన్ని కోల్పోయారన్నారు. ఎంతో మంది బ్రాహ్మణ కవుల పేర్లను లేకుండా చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు.

జయ జయహే తెలంగాణ గీతంలో రెడ్డిల పేరు ఎక్కడ లేకపోడంతో పాటలో వచ్చిన మిగతా కులాల గొప్ప వ్యక్తుల పేర్లను రాకుండా రేవంత్‌రెడ్డి చేశారన్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు పేరును తొలగించి అమరుల పార్కుగా మార్చాలన్నారు. జయ జయహే తెలంగాణ అందెశ్రీ రాసిన పాటను పూర్తిగా 13 చరణాలతో కాకతీయ కళాతోరణం ఉంచాలన్నారు. రాష్ట్ర గీతంపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం రాజకీయ పక్షాలను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందనరేష్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతిమాదిగ, ఎంఎస్పీ జాతీయ నేత మందకుమార్ మాదిగ, ఎమ్మెస్పీ జాతీయ నేత వేల్పుల సూరన్న, రాష్ట్ర నాయకులు మంద రాజు, జన్ను దినేష్, బండారి సురేందర్, గద్దల సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు చేయూతనిద్ధాం

**-తంగ్గెల్లపల్లి రమేష్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన ఉట్కూరి కరుణాకర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొన్నం స్రపభాకర్ యువసేన అధ్యక్షులు తగ్గేల్లపల్లి రమేష్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరుణాకర్ మంచి మృదు స్వభావం కలిగిన వారని, వారు గ్రామములో లేకపోవడం బాధాకరమని అన్నారు. వారి ఆత్మకు శాంతించాలని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇచ్చి ఆర్థిక సహాయం అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కరుణాకర్ పిల్లలు చాలా చిన్న వయస్సులో ఉన్నారని, గ్రామస్తులు, ఇతర స్వచ్ఛంధ సంస్థలు సహాయము చెయ్యడానికి ముందుకు రావాలని అన్నారు. అలాగే ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి సహాయం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కుటుంబ సభ్యుల నుంచి ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెష్ పార్టీ గ్రామాధ్యక్షులు తాళ్ల తిరుపతి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వేచ్ఛ శ్రీపతి మణికిరాన్, మారుపాక సందీప్, ఉట్కూరి శ్రీకాంత్, సంపత్, రమేష్, రాజు, మనోజ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను సన్మానించిన నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో చేసిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా డిల్లీ నడిబొడ్డులోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన జర్నలిస్టులో దీక్షలో సైతం ఢీంబాయి టీవీ సీఈవో వేముల సదానందం నేత పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రం సిద్ధించి దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులను సోమవారం సన్మానించారు. కాగా ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టు ఎన్ఎస్ రావులను శాలువా కప్పి అమరవీరుల చిహ్నంతో కూడిన మెమోంటోలు ప్రధానం చేసి సత్కరించారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పోరాటమే కీలకం

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- బాలసముద్రం:



మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పోరాటం కీలకమని వారి పోరాట స్పూర్తితోనే తెలంగాణ సాధిం చామని చెప్పకతప్పదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సుమారు 27 రోజులు ఎక్కడ బస్సులను అక్కడ ఆపివేసి తెలంగాణ యావత్ జన జీవనాన్ని స్థంబింపజేసి తెలంగాణ ఉద్యమంలో విరోచితమైన పోరాటం చేయటం వలన తెలంగాణ సిద్దించిందన్నారు. వారి పోరాట స్పూర్తిని తెలంగాణ ఆర్టీసి ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దని వారికి త్వరలో సరైనా న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జేఏసీ నాయకులు జీకే స్వామి, సోమిరెడ్డి, పిఎసల్ఎన్ రావు, వీకే స్వామితో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

## 400 మంది పోలీస్ సిబ్బందితో కౌంటింగ్ బందోబస్తు

**-కౌంటింగ్ ముగిసిన తర్వాత ర్యాలీలు, సభలకు అనుమతి లేదు**

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:




నేడు ఎనుమాముల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమె ంటరీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉన్నందున లెక్కింపు కేంద్రంలో వివిధ పోలీస్ విభాగాలకు చెందిన 400 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. ఈ బందోబస్తులో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందితో, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏనుమాముల మార్కెట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రానికి కేవలం ఎంపీ, ఎన్నికల్లో పోటీదారులు, సంబంధిత ఏజెంట్లు పాసులు ఉన్న వారికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలకు అనుమతి లేదని ఎన్నికల కోడ్ ఉల్లంఘిం చిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోబడుతాయని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రాల నందు, బయట ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమతులు ఉన్న వ్యక్తులు మాత్రమే అనుమతిస్తారని సాధారణ ప్రజలకు అనుమతి లేదని సీపీ తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఊరేగింపులు, సభలు సమావేశాలకు అనుమతి లేదని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారీ, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విజేందర్ రెడ్డి కుటుంబానికి సీఎం సలహాదారుడు పరామర్శ

రాయపర్తి, జూన్ 3, ప్రభాతవార్త :

రాయపర్తి మండలం, తిరుమలయపల్లి గ్రామానికి చెందిన జినుగు విజేందర్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించగా ఈ రోజు వారి సమీప బంధువు అయినా తెలంగాణ సలహాదారు నరేందర్ రెడ్డి మృతుని కుంటుంబ సభ్యులను సరామర్శించారు. తదనందరం ఇటీవల కాలంలో స్వల్ప గాయం జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఇల్లంద వ్యవసాయ మరెనకట్ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్నను మర్యాదపూర్వకంగా కలసి పరామర్శించిన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు. గుడి రామచంద్ర రెడ్డి, వవపాక ఎల్లయ్య, మెరుగు రంజిత్, ముద్రబోయిన వంశీ, ముద్రబోయిన సాయి మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

పర్వతగిరి, జూన్ 3, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతిచెందిన సంఘటన పర్వతగిరి శివారు దేవీలాల్ తండాలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ధరావత్ వెంకన్నకు చెందిన ఎద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది.సోమవారం ఎద్దు మేత వేస్తుండగా పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ వైరు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది.ఎద్దు విలువ సుమారు 50,000 ఉంటుందని రైతు విలపిస్తూ తెలిపాడు.

## పిడుగు పాటుకు చూడి గౌడి గేదె మృతి

పర్వతగిరి, జూన్ 3, ప్రభాతవార్త



పిడుగుపాటుకు చూడిగౌడి గేదే మృతిచెందిన సంఘటన పర్వగిరి మండల కేంద్రంలో చేసుకుంది. ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటుతో పర్వతగిరికి చెందిన నర్సెట్టి రాజు చూడి గౌడి గేదె మృతి చెందింది .ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.సంఘటన స్థలాన్ని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ సందర్శించారు.పిడుగు పాటుకు చనిపోయిన గేదె విలువ 70,000 ఉంటుందని బాధిత రైతు నర్సెట్టి రాజు చెప్పాడు.

# పంచాయతీలపై బకాయిల భారం

### - ఏడాదిగా బిల్లుల కోసం నిరీక్షణ- నిర్మాణాలు పూర్తి అయిన విడుదల కాని నిధులు-





**కారేపలి, జూన్ 3, ప్రభాతవార్త :**

పల్లెల్లో సకల సౌకర్యాలు కల్పించి ప్రగతిబాటలో నడిపిస్తూ పట్టణాలకు వలసలు అరికట్టాలని అప్పటి తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటుతో పాటు పల్లె ప్రకృతి వనాలు, వైకుంతధామాలు నిర్మించి పల్లెలు పట్టణశోభను సంతరించుకునేలా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. మొదటి, 2విడతల పల్లెప్రగతి కార్యక్రమం ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగిపోయినా 3,4వ విడతలకు వచ్చేసరికి నిధుల సమస్య ప్రతిబంధకంగా మారింది. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా ఫ్రీజింగ్ విధించడంతో పనులు చేపట్టిన సర్పంచులకు, కాంట్రాక్టర్లకు బిల్లులు అందక ఆస్తులు అమ్ముకునే పరిస్ధిలులు ఏర్పడ్డాయి. పనులు పూర్తి చేసి కొందరు అప్పుల బాధతో అల్లాడుతుంటే నిధులు లేక పెట్టిన డబ్బు చేతిక రాక అర్ధాంతరంగా పనులు నిలిపివేసినవారు మరికొందరున్నారు. పల్లె ప్రగతి పనులు పూర్తి చేయాలంటూ ఆనాడు జిల్లా కలెక్టర్ ఒత్తిడి పెరిగిపోవడంతో పనులు పూర్తి చేసి సర్పంచులు దిక్కుతోచని స్ధితిలో పడిపోయాడు. నేడు నూతన ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు నిధులు విడుదల చేస్తారని వెయికళ్ళతో మాజీ సర్పంచులు వీక్షిస్తున్నారు. నూతన పంచాయితీ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు అప్పులు తీసుకొచ్చి నిర్మాణాలు పూర్తిచేసిన పంచాయితీ కార్యాలయాలపై బకాయిల భారం అధికం కావడంతో నిర్మాణాలు పూర్తి చేసిన సర్పంచులకు నేడు పెనుభారంగా మారింది. నిర్మాణాలు కొంతమేర పూర్తి చేసిన మాజీ సర్పంచులు కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పలువురు ఆర్ధిక భారంతో సతమతమౌతున్నారు. ఏడాదిగా బిల్లుల కోసం నిరీక్షస్తున్న నేటికి విడుదల కాకపోవటంతో దిక్కుతోచని స్ధితిలో సర్పంచులు కొట్టుమిట్టాడుతున్నారు.

సింగరేణి మండలంలో 16పంచాయితీ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టగా బజ్జతండా పాత కమలాపురం గ్రామపంచాయితీలు నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంబోత్సవాలు జరిగాయి. బజ్జతండా పంచాయితీలు మంజూరు చేసిన రూ. 20లక్షలు కథనంగా మరో రూ. 2లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి అయ్యింది. కానీ విద్యుత్ సరఫరా ఇవ్వాలంటే అధనంగా డీడీ చెల్లించాల్సి ఉన్న పంచాయితీలో నిధులు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. 2023 డిసెంబర్‌లో బజ్జతండా గ్రామపంచాయితీ కార్యాలయంనిర్మాణం పూర్తి చేసుకొని వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్‌తో ప్రారంభించడం జరిగింది. కానీ ఇప్పఇవరకు ఒక్క రూపాయి బిల్లు కూడా రాలేదని, ఈ విషయంపై ఆఫీసర్లను అడిగితే ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సి ఉందని చెబుతున్నారని మాజీ సర్పంచ్ బానోత్ సంధ్యారాందాస్ వాపోయారు.

నిర్మాణాల దశలో ఉన్న కార్యాలయాలకు అయితే ఇప్పటివరకు ఏ పంచాయితీకి నిధులు విడుదల కాకపోవడం ఆర్ధికంగా సంబంధిత సర్పంచులుకాంట్రాక్టర్లు నానా ఇబ్బందులు పడుతు8న్నారు. ఇప్పటివరకు స్లాబ్ పూర్తి కాగా ఫోరింగ్, కరేంట్ పనులు పెండింగ్లో ఉన్నాయి, ఇప్పటివరకు గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు రూ. 16 లక్షలకు పైగా చేసినా ప్రభుత్వ రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో అప్పులు తెచ్చి పనులు చేశామని, వాటిని వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్ ఎట్టి రజని రామారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణపు పెండింగ్ బిల్లులు విడుదల అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# పాత కేసుల పేరుతో ఫారెస్టు వేధింపులు

### -పోడుకు పట్టాలిచ్చిన కేసులు పోలే-వేధింపులు ఆపకుంటే ఉద్యమం ఉధృతం వ్యకాస



**కారేపల్లి, జూన్ 3,, ప్రభాతవార్త :**

వ్యవసాయ సీజన్ ప్రారంభమైందంటే ప్రశాంతమైన పోడులో ఫారెస్టు చర్యలతో అలజడి ప్రారంభమవుతుంది. 2017, 2019 లో పోడుసాగు చేస్తున్నారని గిరిజన, గిరిజనేతర రైతులపై పెట్టిన కేసులకు సంబంధించి బాధితులు కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. ఆదే కేసులకు సంబంధించి ఇప్పుడు ఫారెస్టు పటదారులు విచారణ చేయాలని సోమవారం విచారణకు హాజరుకావాలంటూ సమాన్లు (నోటీస్) జారీ చేశారు. దీనిపై బాధితులు ఫారెస్టు కార్యాలయం వద్దకు రాగా అధికారులు జాడ కనిపించలేదు. కారేపల్లి ఫారేస్టు రేంజ్ పరిధిలోని కారేపల్లి బీట్ లో తరతరాలుగా గిరిజన, గిరిజనేతర పేదలు పోడుసాగుచేసుకోని జీవిస్తున్నారు.2017 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం హరితహారం పేరుతో పేదల నుండి పోడు భూమిని వెనకకు తీసుకోవాలని ఎత్తుగడను పేదలు సిపీఐ ఎం ఆధ్వర్యంలో ఎదుర్కొన్నారు దానిపై అప్పటి ఎమ్మెల్యే చొరవతో సాగుకు ఫారెస్టు అటంకం చెప్పకుండా ఒప్పంధం కుదిరింది. తర్వాత 2019 లో పోడు చుట్టు కందకాలు తీయటానికి ఫారెస్టు చేసిన ప్రయత్నాన్ని సైతం పేదలు సీపీఐ ఎం ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఫారెస్టు అధికారులు 21 మందిపై కేసులు పెట్టగా వారు కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ సీజన్ ప్రారంభిస్తున్న తరుణంలో మరోసారి ఫారెస్టు అధికారులు విచారణకు హాజరు కావాలని నోటీసుల రావటంతో పేదలను భయభ్రంతులకు గురవుతున్నారు. ఉన్న తాధికారుల మెప్పుకోసం నోటీసులు ఫారెస్టు అధికారుల మెప్పుకోసం నోటీసులు ఫారెస్టు అధికారులు ఉన్నతాధికారుల మెప్పుకోసం పేదలకు నోటీసులిచ్చి భమభ్రంతులకు గురిచేస్తున్నారని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షలు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం ఫారెస్టు నోటీసులు అందుకున్న పేదలతో కలిసి ఫారెస్టు కార్యాలయం వచ్చిన వారికి అధికారులు కార్యాలయంలో కనిపించలేదు. ఆ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కారేపల్లి భీట్ పరిధిలో గిరిజన, గిరిజనేతరులు సాగు చేస్తున్నారని వీరి హక్కుపత్రాలు ఇవ్వాలని గత ప్రభుత్వం హాయాంలో దరఖాస్తులు చేసుకోగా ఎఫ్ఆర్సీ కమిటీ సర్వే సైతం చేశారన్నారు. ఈ క్రమంలో గిరిజనులకు మాత్రమే పట్టాలివ్వగా గిరిజనేతరుల పట్టాలు పెండిరగ్‌లో ఉన్నాయన్నారు. పాత కేసుల పేరుతో హక్కు పత్రాలున్నా గిరిజనులు, పత్రాలు లేని గిరిజనేతరులకు నోటీలిచ్చారని ఆయన తెలిపారు ఇది పేదలకు భయాందోళనకు గురిచేయటంతో మరిన్ని కేసులు నమోదు చేయటానికి ఫారెస్టు అధికారుల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫారెస్టు చర్యలు ఆపక పోవపోతే పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాసిన్ని నాగేశ్వరరావు, పాలిక సారయ్య, రామగిరి కృష్ణ, చెవుల కృష్ణ, పులసం రాజశేఖర్ తదితరులు ఉన్నారు.




## ప్రతి కార్యకర్త బిజెపి బలోపేతానికి పాటుపడాలి

### రాబోయే రోజుల్లో బిజెపిదే అధికారం
### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం



**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :**

బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువమోర్చ కార్యకర్త పార్టీకి వెన్నెముకలా ఉండాలని, ఒక సైనికుడిగా పనిచేసి బిజెపి పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బిజెపిని అధికార దిశగా అడుగులు వేసే విధంగా ప్రతి కార్యకర్త పాటుపడాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గినేని దుర్గ ప్రసాద్, మేర్గు కృష్ణమూర్తి, కల్లెపు ప్రవీణ్, రెడ్డి రంజిత్, అజ్మీర రాజేష్, ప్రధాన కార్యదర్శులుగా కత్తి హరీష్ గౌడ్, మ్యాదరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులుగా కంచు కుమారస్వామి, వినుకొల్లు చక్రవర్తి, రాకేష్, మహేష్, ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ సుధీర్, అధికార ప్రతినిధిగా విక్రాంత్, కోశాధికారిగా కుక్కల పవన్, ప్రచార కార్యదర్శిగా నరేష్ శర్మ, మహిళా సెల్ కన్వీనర్‌గా మాలోతు చరిత, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, మణికాంత్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్, జిల్లా కార్యదర్శి రవీంద్రాచారి, కిసాన్ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణారావు, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి రవిరెడ్డి, మండల అధ్యక్షులు గాదం కుమార్, యువమోర్చ అసెంబ్లీ ఇంచార్జీ బొజ్జ సిద్దార్థ, కో ఇంచార్జీ రాజ్ కుమార్, కో ఆర్డినేటర్ సేనాపతి, బిజెవైఎం మండల అధ్యక్షులు జక్కుల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి ఉద్యమ ఫలితమే నేటి స్వరాష్ట సాధన

## అభివృద్ధి జరగాలంటే కెసిఆర్ రావాలే

**కారేపల్లి, జూన్ 3,, ప్రభాతవార్త ః**

తెలంగాణ ఏర్పడి పదేళ్ల పూర్తవుతున్న తరుణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో సింగరేణి మండలానికి చెందిన ఉద్యమకారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ వంతు పాత్రను పోషించిన సోమందుల నాగరాజు, జడల వెంకటేశ్వర్లు, తోట మల్ల సాయి, శంకర్, వీరు, సురేష్ లను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ మేమెంటో బహుకరించి సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం సాధనాకై తెలంగాణ వాచ్చుడో కెసిఆర్ చాచ్చుడో అనే నినాదంతో ఆనాడు ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధివచుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ వంతు పాత్ర పోషించిన ఉద్యమకారులను గౌరవించుకోవాలనే కెసిఆర్ సూచనలతో వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని, పూర్వ వైభవం రావాలంటే అది కెసిఆర్ ఒక్కడితోనే సాధ్యమని అన్నారు. ఉద్యమకారులను గుర్తించి తమకు గౌరవాన్నిచ్చిన రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతూ తెలంగాణ సాధించుటకై ఉద్యమ పోరాటంలో అడుగడుగునా నిర్బంధాలు ఎదురైన ఖాతరు చేయలేదని అక్రమ కేసులను సైతం తమపై మోపారన్నారు అన్నారు. ఆనాటికి ఉద్యమ ఫలితమే నేటి స్వరాష్ట్ర సాధన అని, అభివృద్ధి జరగాలంటే కెసిఆర్ తోనే సాధ్యమని ఉద్యమకారులు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతితో పాటు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడిని సన్మానించిన బీఆర్ఎస్ జిల్లా కమిటీ



**ఏటూర్‌నాగారం, జూన్ 03, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఏటూర్‌నాగారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు తుమ్మ మల్లారెడ్డిని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు), ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2001 నుండి నేటి వరకు ఉద్యమకారుడిగా పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ పార్టీకి ఎనలేని కృషి చేసిన ఆత్మీయుడు, అందరి వాడు మల్లారెడ్డిని సన్మానించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు, అమరుల త్యాగ ఫలంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పురోగతితో అమరుల త్యాగాలకు అసలైన నివాళి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలోని అభివృద్ధి ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణ,పాలెం శ్రీనివాస్, ఈసం రాంమ్మూర్తి, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, కావిరి చిన్ని కృష్ణ, వావిలాల రాంబాబు, పిన్నింటి మధుసుధన్ రెడ్డి, గాదె శ్రీనివాస్, పీఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, తుకాన్ని శ్రీనివాస్, రామ సహాయం శ్రీనివాసరెడ్డి, కోకిల మహేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## క్యాష్ ఇంఛార్జిగా బోడా బద్రు సేవలు అభినందనీయం





**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త**
ఎస్‌బిఐలో ఐదు సంవత్సరాల పాటు క్యాష్ ఇంఛార్జిగా బోడా బద్రు చేసిన కృషి అమోఘం అని పలువురు కొనియాడారు. సోమవారం బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బద్రును ఖాతా దా రులు, బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రతి రోజు ఖాతాదారులతో ఇబ్బంది లేకుండా సమర్ధవం తంగా విధులు నిర్వర్తిం చారని, బద్రును చూసి తాము గర్వపడటమే గాక, ఆయన్ను చేసి చాలా నేర్చుకున్నామని కొనియాడారు. తల్లాడ ఎస్‌బిఐలో క్యాష్ ఇంఛార్జిగా బాధ్యతలు నిర్వర్తిం చడం కఠినమైనా, ఏనాడు వివాదాలు లేకుండా బ్యాంక్‌ను అగ్రభా గాన ఉంచడంతో పాటు బంగారం తాకట్టుపై కూ డా విరివిగా ఋణాలివ్వడంలోబద్రునురా బోయే అధికారులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్యా ష్ ఇంఛార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, బంగారం తాకట్టుపై ఋణాలు ఇప్పించడంతో తల్లాడ బ్యాంక్ ప్రత్యేకతను సంతరించుకుం దన్నా రు. సన్మాన గ్రహీత బోడా బద్రు మాట్లాడుతూ ఖాతాదారుల సహకారం వల్లే ఐదు సంవత్సరాలు పనిచేశానని, తాను తన తల్లిదండ్రుల తరువాత బ్యాంక్‌నే గౌరవించేవాడిని అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ, క్లర్క్ బాలు, సిబ్బంది ముస్తఫా, శ్రీను, జర్నలిస్టులు ఎండి. బహదూర్, జి. నారాయణ, బెల్లంకొండ అంజయ్య, రాయల రాము, నరసింహారావు,తుమ్మలపల్లిరమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ : తెచ్చింది కాంగ్రెస్

### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్

**పరకాల,జూన్ 3, ప్రభాతవార్త**
60 యేండ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని,తమ కాంగ్రెస్ పార్టీ గెలుపోటములను తృణప్రాయంగా భావించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ దేవత సోనియమ్మ అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీతో,మాజీ సీఎం కేసీఆర్‌తో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాలేదని,విద్యార్థుల బలిదానాలు, కవులు, కళాకారుల, మేధావుల, ఉద్యోగుల, కార్మికుల, కర్షకుల, కులసంఘాల, తెలంగాణ ప్రజల ఉద్యమాన్ని గ్రహించి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్, జేఏసీ కమిటీ చైర్మన్ కోదండరాం వంటి మేధావుల అభీష్టం మేరకు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణను ప్రకటించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు మాజీ సీఎం కేసీఆర్‌తోనే జరిగి ఉంటే నేడు కేసీఆర్ ఓటమిని చవిచూసేవారు కాదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం 10 యేండ్ల పాలనలో తెలంగాణ ఆగమైందని,ఎలాంటి అభివృద్ధి జరగలేదని,తెలంగాణలోని అన్ని రకాల ప్రజల వ్యతిరేకతను బిఆర్ఎస్ ప్రభుత్వం మూటగట్టుకోవడం వలనే నిరాశ నిస్పృహలో ఉన్న తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను గద్దెదించడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌ను తెలంగాణలో ప్రజలు అందలం ఎక్కించారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆడంబరంగా,అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం తెలంగాణ ప్రజల అదృష్టమని అన్నారు.



# అందరి చూపు ...... ఆంధ్రా వైపే !

## నేడు ఆంధ్రా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు -సత్తుపల్లిలో జోరుగా పందాలు

***సత్తుపల్లి, జూన్ 03, ప్రభాతవార్త:***
సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటమే కాకుండా ఈ ప్రాంత వాసులకు ఆంధ్రా ప్రాంతం వైపు అధికంగా బంధుత్వం ఉండటంతో ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు మరియు దేశ వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు హోరాహోరీగా ప్రచారాలు నిర్వహించగా, వీటి ఫలితాలు మంగళవారం వెలువడుతుండటంతో ఆంధ్రావారే కాకుండా తెలంగాణ ప్రజలు అందరి దృష్టి ఆంధ్రాప్రాంతం వైపే ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లో గత నెల 13వతేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు ఒకే సారి జరగ్గా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కేవలం పార్లమెంట్ ఎన్నికలు మాత్రమే జరిగాయి. పై రెండు రాష్ట్రాలో ఈ ఎన్నికలు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాలు ముమ్మరం చేసి ఓటర్లను ప్రశన్నం చేసుకున్నారు. సరిహద్దు ఉన్న ఆంధ్రాలో అసెంబ్లీ ఎన్నికలు అధికార వైఎస్ఆర్ పార్టీ, తెలుగుదేశం కూటమిలు, ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల ముందుకు వెళ్లారు. గత 20 రోజుల నుండి ఓటర్ల మనోగతాలు ఈవీఎంలలో నిక్షిప్తమై స్ట్రాంగ్ రూమ్‌లలో మూడంచెల భద్రత మధ్య ఉండగా, మంగళవారం ఉదయం 7. గంటలకు ఈవీఎంలు తెరవనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రదాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారాలు చేసుకున్నారు. ఎవరికి వారు ఆంధ్రాలో అధి కారం మాదంటే మాదని వైఎస్ఆర్, తెలుగుదేశం కూటమిలలో ధీమా వ్యక్తం చేస్తున్నారు.

***లక్షల్లో పందాల జోరు ......***

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గత నెల 13న జరిగిన 175 అసెంబ్లీ ఎన్నికల్లో మంగళవారం జరిగే కౌంటింగ్‌లో గెలుపు ఓటమిలపై విపరీతంగా పందాలు కట్టారు. సత్తుపల్లికి సరిహద్దున ఆంధ్రా ఉండటంతో నిత్యం తెలంగాణ ప్రాంత వాసులు ఆంధ్రావైపు పట్టణాలకు వెళ్లడం తరుచూ జరుగుతుంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై పందాగాళ్ల లక్షల్లో చేతులు మారాయి. ఈ సారి ఆంధ్రాలో తెలుదేశం కూటమి అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం,జనసేన పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పందాలు కాయడం జరిగింది. అలాగే అధికారంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ తిరిగి మళ్లీ పగ్గాలు చేపడుతుందని ఆ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పందాలు కాయడం జరిగింది. అలాగే ఈ జనరల్ అసెంబ్లీ ఎన్నికలే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో గత నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ అభ్యర్థి గెలుపు, ఓటమిపై పందాలు జోరుగా జరిగాయి. ప్రస్తుతం సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావు గెలుపు ఖాయమని బీఆర్ఎస్ అభిమానులు పందాలు జోరుగా కాయగా, అలాగే సీపిఎం, సీపీఐ, టిడిపి పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆర్. రఘురామ్‌రెడ్డి భారీ మెజార్టీతో ఎంపిగా గెలుస్తారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు జోరుగా సత్తుపల్లి మరియు పరిసర గ్రామాల్లో పందాలను జోరుగా కాసినట్లు సమాచారం. అటు ఆంధ్రా ఎన్నికలు , ఇటు తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు మంగళవారం మరి కొన్ని గంటల్లో ఎవరు విజేతలో వారి జాతకాలు తేలనున్నాయి.

ఈ ఎన్నికల ఫలితాలపై ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. ఈ రోజు అందరూ ఫలితాల కోసం టీవీలకే పరితమవడం విశేషం.

## సింగరేణి పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలి

**కొత్తగూడెం టౌన్, జూన్ 3 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ బస్తీలు, కార్మిక వాడల్లో సింగరేణి సంస్థ తాగునీరు సరఫరాకు ఏర్పాటు చేసిన పైపులైన్లకు ఏరనపరడిన లీకేజీలను అరికట్టాలని సీపీఐ పక్ష కౌన్సిలర్లు, నాయకుల బృందం సింగరేణి అధికారులను కోరారు. ఈ మేరకు పట్టణ పరిధిలోని దుర్గాకళామందిర్ సమీపంలో ఏర్పడిన పైప్‌లైన్లు లీకేజీ ప్రాంతాన్ని సోమవారం కౌన్సిలర్లు, నాయకులు బృందం సందర్శించింది. అనంతరం సింగరేణి సంస్థ సివిల్ జనరల్ మేనేజర్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. లీకేజీలు కావడంతో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ప్రస్తత వేసవిలో ప్రజలకు సరిపడా నీరు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. క్రమం తప్పకుండా తాగునీటి సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెద్దాడు నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, అజీజ, భూపేష్‌లు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిని అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 3 – ప్రభాతవార్త:**
టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి పి.అమృతవర్ష ని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ ఇంక్లైన్‌కు చెందిన అమృతవర్ష అశ్వారావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతూ యూనివర్సిటీ పీడీ రెహమాన్ వదనద శిక్షణ పొందుతూ ఇటీవల జరిగిన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనపర్చి పతకాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో పరంధామరెడ్డి, ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్, సిబ్బంది తిరుమలరావు, లక్ష్మణ్,లు పాల్గొన్నారు.



# తొలకరి పలకరింపు పుడమితల్లి పులకింత

### -చల్లబడిన వేసవి తాపం..
### -సేదతీరిన జనం
### -మురిసిపోతున్న అన్నదాతలు



పరకాల-ప్రభాతవార్త

కోటి ఆశలతో రైతు ఖరీఫ్ సాగు ఎదురుచూస్తున్న ఏరువాక రానే వచ్చింది...ఏరువాకతో పాటే తొలకరి పలకరించింది...తొలకరి పలకరింపుతో పుడమితల్లి పులకించింది...పచ్చపచ్చని ప్రతి ఆకూ..పసందైన కథ వినిపిస్తోంది.కొమ్మరెమ్మల్లో దాగిన కోయిల ఆ పాటలే ఆలపిస్తోంది.తొలకరి రాకతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.చినుకు రాలగానే గత కష్టాలను మరచిపోయి మళ్లీ కాడి అందుకునే తత్వం రైతలది.అందుకే ఏటా ఎన్ని కష్టాలు వచ్చినా పంటిబిగువున దిగమింగుకుని నమ్ముకున్న భూమితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ముందుకు సాగుతాడు.రైతుల కోసం చినుకు పడితేనే భూమి చిగురిస్తుంది.పుడమి పలకరిస్తుంది.మట్టి వాసనలు పరిమళిస్తాయి.ఈ సారి పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఒకింత సంశయానికి లోనవుతూ ఖరీఫ్ సాగుపై ఆశలు పెట్టుకున్న రైతాంగం,నైరుతీ రుతుపవనాల ప్రవేశానికి ముందే తొలకరి వర్షాలు పలుకరించడంతో పులకించిపోతున్నారు.గతేడాది వర్షాలు అనుకూలించని కారణంగా ఖరీఫ్‌తో పాటు రబీ సీజన్‌లోనూ రైతులు ఒకింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.అయినప్పటికీ సాధారణ విస్తీర్ణంలోనే పంటలను సాగు చేయగలిగారు.ఇలాంటి పరిస్థితుల్లో కనీసం ఈ ఏడాదైనా ప్రకృతి అనుకూలిస్తుందో లేదోనన్ సంశయంతో రైతులు ఖరీఫ్ సాగుకు ఏర్పాట్లు చేసుకోవడంలో నిమగ్నమైన తరుణంలో మృగశిర కార్తె(మిరుగు)కు ముందే వర్షాలు పలుకరించడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం రాత్రి మొదలుకొని తెల్లవారుజామువరకు పరకాల డివిజన్ అంతటా ఓ మోస్తారు స్థాయిలో వర్షాలు కురిశాయి.ఇటీవల కాలంలోనే అకాల వర్షాలతో పాటు అడపాదడపా చెదురుముదురుగా వానలు పడుతున్నప్పటికీ ఆదివారం రాత్రి మోస్తారు వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.వేసవి ఉక్కపోతతో అల్లాడిన ప్రజానీకానికి సోమవారం చల్లగా మారిన వాతావరణం సాంత్వన చేకూర్చింది.దాదాపుగా అంతటా తొలకరి రూపంలో ఒక మోస్తారు నుండి భారీగా వర్షం కురియడంతో ఖరీఫ్ పనులను సకాలంలో చేపట్టేందుకు అవకాశం ఏర్పడింది.ఇప్పటికే భూములు దుక్కులు దున్ని,ఎరువులు, విత్తనాలను సమకూర్చుకున్న రైతులు నారు చల్లడం,విత్తులు వేయడంలో నిమగ్నం కానున్నారు.ఇదే తరహాలో ఒకటి, రెండు వర్షాలు కురిస్తే సకాలంలో పంటలు వేసుకునేందుకు అవకాశం లభిస్తుందని తద్వారా పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**పెరగనున్న పత్తి సాగు విస్తీర్ణం...**

గతేడాది పత్తి పంటలో ఆశించిన దిగుబడి రాలేదు.అతివృష్టి,వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దిగుబడి రాక నష్టపోయిన రైతులు మరోసారి పత్తి పంట వేయడానికి సిద్ధమవుతున్నారు.రైతుల డిమండ్ దృష్ట్యా వ్యాపారులు పత్తి విత్తనాలను బ్లాక్ చేసి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారనే కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయశాఖ అధికారులు బ్లాక్ మార్కెట్ చేసే వ్యాపారులపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పోలీస్ సేవలకు పురస్కారం

### ఏఎస్సై వేణు గోపాల్‌కి సేవా పురస్కారం
### పురస్కారం అందించిన జిల్లా ఎస్పీ డా.శబరీస్

వెంకటాపూర్, ప్రభాతవార్త :

పోలీస్ శాఖలో చేసిన సేవకు తగిన గుర్తింపు వచ్చింది. ఎన్నో ఏళ్లుగా విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలకు వచ్చిన పురస్కారాలే ఆయనకు ఆభరణమయ్యాయి. తాను చేసిన సేవలకు రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ములుగు ఎస్పీ డా. శబరీష్ సేవా పురస్కారం అందజేసి సత్కరించారు. తన సర్వీసులో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు వచ్చిన ఏఎస్సై వెణు గోపాల్ పై ఈ వారం ప్రత్యేకం. వివరాలలోకి వెళితే.., 1990 వ సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన ఆయన కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సైగా పదోన్నతులు పొందారు. తన 34 సంవత్సరాల సర్వీసులో ఎలాంటి రిమార్కు లేకుండా విధులు నిర్వర్తించారు. ఆయన చేసిన సేవలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆధ్వ ర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకటా పూర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న దాశరథి వేణు గోపాల్ పోలీస్ విభాగంలో సేవా పురస్కార్ అవార్డును జిల్లా ఎస్పీ శబరీష్ చేతుల మీదుగా అందుకున్నారు. గత కొంత కాలంగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వేణు గోపాల్ చేస్తున్న సేవలను గుర్తించి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఏఎస్సై వేణు గోపాల్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు సేవా పురస్కార్ అవార్డు ఇచ్చిన జిల్లా ఎస్పీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు మరియు పోలీస్ సిబ్బంది వేణు గోపాల్ ను ప్రత్యేకంగా అభినందించారు.



## ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సర్వం



**-కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రావీణ్య**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

నేడు జరగనున్న వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య తెలపారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులో జరగనున్న 108 భూపాలపల్లి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఓట్ల లెక్కింపులో సిబ్బంది, పోలీస్ మొత్తం 2500 మంది సిబ్బంది ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి 18 రౌండ్లు ఏర్పాటు చేశామని, 18 టేబుల్స్ కు విధులు నిర్వహించు సూపర్ వైజర్లు, మైక్రో అబ్సర్వర్స్, సమూహక సిబ్బంది, డేటా ఎంట్రీ, ఎన్‌కోర్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులో జరగనున్న 108 భూపాలపల్లి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఓట్ల లెక్కింపులో సిబ్బంది, పోలీస్ మొత్తం 2500 మంది సిబ్బంది ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి 18 రౌండ్లు ఏర్పాటు చేశామని, 18 టేబుల్స్ కు విధులు నిర్వహించు సూపర్ వైజర్లు, మైక్రో అబ్సర్వర్స్, సమూహక సిబ్బంది, డేటా ఎంట్రీ, ఎన్‌కోర్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు తెలిపారు. లెక్కింపు ప్రక్రియలో విధులు నిర్వహించు సూపర్వై జర్లు, సహాయకులు, మైక్రో అబ్సవర్లకు, రో ఇంచార్జిలకు నియోజక వర్గం వారిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రెండో విడత ర్యాండమేజేషన్ ద్వారా విధులు కేటాయించామని, 4వ తేది ఉదయం సాధారణ ఓట్లు లెక్కింపు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో తుది ర్యాన్డమైజేషన్ నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఎన్నికల కమిషనర్ రౌండ్ వారిగా ఎన్‌కోర్ లో ఫలితాలు అప్లోడ్ చేయు విధంగా ఎన్ కోర్ సిబ్బందికి, ఐటి సిబ్బందికి శిక్షణ ఇచ్చి సన్నద్ధం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది 4వ తేది ఉదయం గంటలకు ఓట్లు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్డిఓ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగిలాల్, సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్, అవినాష్, ఈడిఎం శ్రీకాంత పాల్గొన్నారు.

## పోలీస్ శిక్షణ కేంద్రంలో కంటి వైద్య శిబిరం

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:

ప్రముఖ కంటి వైద్య ఆసుపత్రి శరత్ మాక్స్ విజన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో సిటీపోలీస్ శిక్షణ కళాశాల వరంగల్(మడికొండ) నందు ఇండోర్, అవుట్డోర్ శిక్షకులుగా పని చేస్తున్నటువంటి సిబ్బందికి సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ రాగ్యా నాయక్, అడిషనల్ డిసిపి, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇండోర్, ఔట్డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంబరాల కోసం ప్రధాన పార్టీల ఉత్సాహం

### -నేడు కౌంటింగ్
### -లోపల గుబులు, పైన ధీమా
### -లోక్ సభ ఫలితాలపై టెన్షన్

పరకాల-ప్రభాతవార్త:

పరకాలలో త్రిముఖ పోటీ జరిగిన నేపథ్యంలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో సంబరాలు నిర్వహించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నాయి.మంగళవారం ఓట్ల లెక్కింపు చేపట్టనుండడంతో పాటు లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు,పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.అన్ని పార్టీల అభ్యర్థులు, నాయకులు లోపల గుబులుతో పైన ధీమా ప్రదర్శిస్తున్నారు.ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాలతో ఆయా పార్టీల తమ ఉనికిని ప్రతిష్టాపించుకోవాలనే లక్ష్యంతో లోక్ సభ ఎన్నికల్లో పావులు కదినట్లు బహిరంగ రహస్యం.విజయాలు,పరాజితులు తమ శక్తి యుక్తులా ప్రచారం చేసి తమ పార్టీ అభ్యర్థి విజయానికి పాటుపడ్డారు.మండుటెండలో సైతం ప్రచారం నిర్వహించి దిగువ శ్రేణి నాయకులు తమ ఉనికి ప్రతిష్టాపించుకున్నారు.ఎందుకంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థిత్వాలను ఖరారు చేసుకోవాలనే ధ్యేయంతో వారు తమకు మించిన కష్టాలను ఎదుర్కొవడం గమనార్హం.

## రోషం చూపిన రోహిణి కార్తె !

### -గాలి దుమారం...ఉరుములు మెరుపులు
### -పగలేటో(రో)ళ్ళకు ఉపశమనం
### -ఒక రోజే ప్రతాపం

పరకాల-ప్రభాతవార్త:

రోహిణి కార్తె తప్పుతే వర్షాకాలం ప్రారంభంలోనే తన రోషాన్ని చూపించింది.గాలి దుమారం,ఉరుములు మెరుపులతో సుమారు గంటపాటు వర్షించింది.దాంతో 45డిగ్రీల ఉష్ణోగ్రత స్థాయి చల్లబడింది.రోహిణి కార్తెలో పడితే వర్షాలు..లేదా రోళ్ళు సైతం పగులుతాయనే సామెత జన ప్రాచుర్యం. అలాంటిది రోహిణి కార్తె ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా కురిసిన వర్షంతో వాతావరణం కాస్తంత చల్లబడడంతో జనాలకు పేర్కొన్నట్లయింది.ఈ కార్తెలో మిగతా రోజులు అంతా వర్షాలు కురిస్తే భూమ్మీద ఉన్న జీవరాశులకు ఎంతో ఉపశమనం ఉంటుందని ఆశిస్తున్నారు.త్వరలోనే నైరుతి రుతుపవనాలు రానున్నాయని వాతావరణ శాఖ ప్రకటిస్తున్నాడంతో ఇటుపక్క జనం,అటుపక్క రైతులు సంబరపడిపోతున్నారు.ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో విత్తనాల కొనుగోలులలో రైతాంగం అప్రమత్తమై విత్తనాల దుకా ణాలకు బారులు దీరడం గమనార్హం.వాతావరణ శాఖ కూడా ఏడాది వర్షాకాలంలో సరిపడా వర్షాలు కురుస్తాయని సూచించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.రోహిణి కార్తె మొత్తంగా వర్షాలు కురిస్తే వాతా వరణం చల్లబడి ప్రశాంతత ఏర్పడుతుందని జనం కోరుకుంటున్నారు.

## సివిల్ ఆసుపత్రిని సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ

చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిని డిఎం అండ్ హెచ్ఓ మధు సూదన్ సోమవారం సంద ర్శించారు. జనరల్ వార్డు లోకి వెళ్ళి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఒపి రిజిస్టర్ ను పరిశీలించి రోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అయితే ఇది ఇలా ఉండగా 108 వాహనాలు రోగులను ప్రభుత్వ ఆసుపత్రిలోకి తరలించ కుండా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్నారను ఆరోపణల నేపథ్యంలో డిఎం అండ్ హెచ్ఓ మధుసూదన్ ఆస్పత్రికి వచ్చినట్లు సమాచారం. ఆయన వెంట వైద్యురాలు అఖిల ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త

మానవ మనుగడ కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం వననర్సరీలను పరిశీలించారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. వన సేవకులు, వన నర్సరీలను బాగా చూసుకోవాలన్నారు. ఎన్నిరకాల మొక్కలను పెంచుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వంద శాతం ఇంటి నల్లా పన్నులు వసూలు అయ్యే విధంగా సిబ్బంది చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, టీఏ సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జయ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాటు

- ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలన
- పరిశీలకులు బండారి స్వాగత్ రన్బీర్ చంద్

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీలకులు బండారి స్వాగత్ రన్బీర్ చంద్ తెలిపారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు సాధారణ పరిశీలకురాలు వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్ల ఓట్లు లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వరంగల్





ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఏడు నియోజకవర్గ సెగ్మెంట్స్‌కి మొత్తం 124 టేబుళ్ళ, 127 రౌండ్లులో లెక్కింపు చేయనున్నారని ఆమె స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి నియోజకవర్గాల వారిగా లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. సిసి కెమెరాలు నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని, గుర్తింపు కార్డులు లేని వ్యక్తులకు లోనికి అనుమతించరని అన్నారు. లెక్కింపు కేంద్రాల్లోకి సెల్ ఫోనున్ల ఎలక్ట్రానిక్ వస్తువులు తదితర వస్తువులకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, జిల్లా నోడల్ అధికారులు, తహశీల్దార్లు ఇక్బాల్, విజయ్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హంతకులే సంతాప సభ జరపినట్లు ఉంది

-మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆదివారం పరేడ్ గ్రౌండ్‌లో,సోమవారం జిల్లాలో ఏనాడూ ఉద్యమంలో పాల్గొనని వారు ఉద్యమకారులను సన్మానిస్తున్నామని అంటున్నారు.ఆ చర్యలను చూస్తే హంతకులే సంతాప సభ జరిపినట్లు ఉంది అని మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వినయ్ భాస్కర్ అన్నారు.ఉద్యమకారులపైకి తుపాకీ ఎత్తిన వారు ఉద్యమ నేలను పాలిస్తుండడం నిజంగా శోచనీయం అన్నారు.తెలంగాణను వ్యతిరేకించిన వారే నేడు తెలంగాణ కోసం కొట్లాడిన తెరాస,భారాసను విమర్శించడడం విడ్డూరంగా ఉందన్నారు.10 ఏండ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో అగ్ర భాగాన నిలిపింది కేసీఆర్ అని అన్నారు.ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడు కుంది బిఆర్ఎస్ ఉద్యమకారులను జైళ్లల్లో పెట్టిన,కేసుల పాలు చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్‌దేనని అన్నారు. ఓరుగల్లు నాటి స్వరాష్ట్ర సాధన ఉద్య మంలో అగ్రభాగాన నిలిచిందని నేడు మరలా ప్రభుత్వంపై పోరాడడానికి సిద్ధమవుతోందని ఓరుగల్లు ఉనికికి, తెలంగాణ అస్థిత్వాన్ని ఓర్చుకోలేని వారు నేడు అధికారంలో ఉన్నారన్నారు. తెలంగాణ, ఓరుగల్లు చరిత్రను ప్రతిబింబించేలా నేడు కేసిఆర్ కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలో పొందుపర్చారు. కానీ రేవంత్‌రెడ్డి సర్కారు



కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగిస్తామన్నారు. ఒక వేళ కాంగ్రెస్ సర్కారు ఆ చర్యకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. ఉద్యమాలు, పోరాటాలు, కేసులు కొత్త కావన్నారు. జిల్లా మంత్రులు సీతక్క, కొండా సురేఖ కాకతీయ కళాతోరణాన్ని చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించకుండా, ఇక్కడి ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండి ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా దర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు భారీ బందోబస్తు

-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ
-కౌంటింగ్ ముగిసిన తర్వాత ర్యాలీలు, సభలకు అనుమతి లేదు

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:

సోమవారం ఏనుమాముల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉన్నందున లెక్కింపు కేంద్రంలో వివిధ పోలీస్ విభాగాలకు చెందిన 400 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ బందోబస్తులో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందితో వరంగల్ పోలీస్ కమీషనర్ ఏనుమాముల మార్కెట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపు కేంద్రానికి ఎంపీ ఎన్నికల్లో పోటీదారులు, సంబంధిత ఏజెంట్లు, పాసులు ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలకు అనుమతి లేదని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రాల నందు, బయట ప్రాంతంలో పోలీసు బందబోస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమతులు ఉనవన వ్యక్తులను మాత్రమే అనుమతిస్తారని, సాధారణ ప్రజలకు అనుమతి




లేదని సీపీ తెలియజేశారు. అధికారులు తమకి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంంగా ముగించాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందని, ముఖ్యంగా మంగళవారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ తెలిపారు. అంతకుముందు ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులను సంబంధిత అధికారులు విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారీ, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఓరుగల్లు లోక్‌సభ బాద్‌షా ఎవరో తేలేది నేడే

మొదటి పేజి తరువాయి :



ప్రధాన పార్టీల నేతలు ఎవరికి వారే. తమ అభ్యర్థి గెలుస్తాడనే దీమా వ్యక్తిం చేస్తున్నప్పటికి పార్టీలో సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. అభ్యర్థులు సైతం ఎవరికి వారే పైకి చెబుతున్నప్పటికి అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. మరోకొన్ని గంటల్లో ఓరుగల్లు లోక్ సభ బాద్‌షా ఎవరో తేలనుంది. లోక్‌సభ కౌంటింగ్‌కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం నుండి కౌంటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వరకే ఫలితాలు వెలువడ నున్నాయి. పోలీసు భద్రతల మధ్య కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝూ తెలిపారు. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ ఎన్ని కల రిట ర్నింగ్ అది కారులు, అన్ని శాఖల ఉన్నతాధికారులు కౌంటింగ్‌కు సర్వం సిద్ధం చేశారు. ప్రధాన పార్టీలే కాకుండా స్వతంత్ర్య అభ్యర్థులు ఈ కౌంటింగ్‌లో పాల్గొననున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎంపి స్థానం ఎవరికి దక్కుతుంతో మరికొన్ని గంటల్లో తేలనుంది.





# ప్రజల ఫిర్యాదులను పరిష్కరించండి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజల నుంచి వస్తున్న పిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి 11 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపించారు. వాటిని పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదుల పురోగతిని తనకు తెలియజేయాలని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు.

# కౌంటింగ్ ఏజెంట్‌ల వద్ద ఇవి తప్పనిసరి

జనగామ టౌన్, ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఏజెంట్ల వద్ద ఉండాల్సిన ఫామ్స్ గురించి జనగామ జిల్లా అధికారులు వివరించారు. ఈసందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8గంటల నుంచి ప్రారంభించే కౌంటింగ్ కోసం ఏజెంట్‌గా వెళ్లే వారు తప్పనిసరిగా ప్రతీ బూత్‌లో పోలింగ్ పూర్తయిన తరువాత ఎన్ని ఓట్లు పోలయ్యాయనే వివరాలతో పీవో సంతకం చేసి ఏజెంట్లకు ఇచ్చిన ఫామ్-17సి, అలాగే ఆర్వో జారీచేసిన కౌంటింగ్ ఏజెంట్ నియామక పత్రం ఫామ్ 18 ఉండాలని తెలియచేశారు.

# తెలంగాణ రేడియోస్టేషన్ల నుంచి ప్రసారమయ్యే వార్తలలో ఏపీవార్తలను మినహాయించాలి

## మాజీ ఓఎస్‌డీ, సీనియర్ సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ నరసింహరాజు కేసిపెద్ది



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ రేడియో స్టేషన్ల నుంచి ప్రసారమయ్యే ప్రాంతీయ వార్తలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాంతీయ వార్తలను మినహాయించాలని హైదరబాద్‌లోని టోటల్ ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ జనరల్‌కు వినతిపత్రం అందచేసినట్లు మాజీ ఓఎస్‌డీ, సీనియర్ సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ నరసింహరాజు కేసిపెద్ది సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యే వార్తలపట్ల కృతజ్ఞతలు తెలియచేసుకోవాలనుకుంటున్నానని, తాను అభిమానినని, అలాగే రోజు ప్రాంతీయ, జాతీయ వార్తలు వినడానికి సమయం కేటాయిస్తానని, ఇది అమూల్యమైన సమాచారం మూలం అని పరిగణించి సివిల్‌సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు రేడియో వార్తలను వినమని సిఫార్సు చేస్తుంటానని, ఎందుకంటే ఇది ప్రస్తుత సంఘటనల సంక్షిప్త అవలోకనం అందిస్తుందన్నారు. విద్యకు మద్దతు సూచనగా తరుచు విద్యార్థులకు రేడియోలను బహుమతిగా కూడా ఇస్తానని తెలిపారు. కాగా, తెలంగాణ నుంచి చాలామంది నాతోపంచుకున్న ఒక సమస్యను మీ దృష్టికి తీసుకవస్తున్నానని తెలిపారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటానికి అనేక పోరాటాలు సంకల్పం ఉన్న గొప్ప చరిత్ర కలిగి ఉందన్నారు. తెలంగాణ పౌరులుగా మేము మా రాష్ట్రంలో విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ పథకాలు, మౌళిక వసతులు, సాంకేతిక పురోగతి పర్యావరణ పథకాలు మరిన్నింటి అభివృద్ధులు వివిధ అంశాలపై సమాచారం తెలుసుకోవడంలో ఆసక్తి కలిగి ఉన్నామన్నారు. కాగా, తెలంగాణ ఏర్పడిన దశాబ్ధ తరువాత ఆంధ్రప్రదేశ్ వార్తలు మాకు సంబంధించి తక్కువ ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పథకాలు, విధానాలు తెలంగాణ రాష్ట్ర పౌరులకు వర్తించవని, వాటి గురించి ప్రాంతీయ వార్తలలో ఏవైనా అప్‌డేట్ వార్తలు మాకు ప్రయోజనం లేదని చెప్పడం ముఖ్యం అన్నారు. భాషా సంయుక్తం ఉండటం వల్ల సంబంధం లేని వార్తలు పౌరులపై మోపబడకూడదని విజ్ఞప్తిచేశారు. తెలంగాణపట్ల మా భావోద్వేగ అనుబంధాన్ని తెలంగాణ సంబంధిత సమగ్ర వార్తలను మాత్రమే అందించి మా నిజమైన ఆసక్తిని పరిగణలోకి తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఫ్యూజ్‌ఆఫ్ కాల్‌సెంటర్లు

## – విద్యుత్‌శాఖ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి

**జనగామ టౌన్, జూన్ 3 ప్రభాతవార్త :**
విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఫ్యూజ్ ఆఫ్ కాల్‌సెంటర్లు అందుబాటులో ఉన్నాయని విద్యుత్‌శాఖ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ వినియోగదారులు ఇంటికి కరెంటు రాకపోయినా మీ ఏరియాలలో కరెంటు లేకపోయినా, మీ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు పోయినా కూడా రైల్వేస్టేషన్‌వైపు, ధర్మకంచ, అంబేద్కర్‌నగర్, గణేష్‌వాడ, రైల్వేస్టేషన్‌రోడ్ కురుమవాడ, సాయినగర్, జ్యోతినగర్, బాలాజీనగర్, ఇందిరమ్మ కాలనీ, దుర్గమ్మగుడి, ప్రెస్టన్ ఏరియా, మూలబావి, శ్రీనివాస్‌నగర్ కాలనీ, కలెక్టరేట్ ఏరియా ప్రాంతాల వారు 9491074617 నంబర్‌కు ఫోన్ చేయగలరని, అదేవిధంగా జనగామ టౌన్ వన్ ఏరియా, గీతానగర్, గిర్నిగడ్డ, బాణాపురం, వడ్లకొండ మొదలగు ప్రాంత వినియోగదారులు మీ యొక్క ఫీజ్ ఆఫ్ కాల్ నెంబర్ 9491075101నంబర్‌కు ఫోన్ చేయగలరని తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్‌సెంటర్లకు వినియోగదారులు 365రోజులు ఎప్పుడైనా కాల్ చేయవచ్చునని, మీ ఫోన్ నెంబర్ ఏరియా మీ ఇంటి ముందు ఉన్న పోల్ నంబర్ తెలియచేస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలియచేశారు.

# చుక్కారామయ్యను కలిసిన ఎమ్మెల్యే యశస్విని

**పాలకుర్తి, జూన్ 3 ప్రభాతవార్త :**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ఐఐటీ చుక్కారామయ్యను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రజాప్రతినిధులు కలిసారు సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝూన్సీ రెడ్డితో కలిసి చుక్కారామయ్యను కలిసి ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.



# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు



**పాలకుర్తి, జూన్ 3 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలంలో విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ వేల ఎవరైనా విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తే వారిపై కఠినచర్యలు తీసుకోబడునని, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని అతిక్రమించిన వారిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. ఈనెల 4వ తేదీన ఎనుమాముల మార్కెట్‌లో నిర్వహించబడే ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున 144సెక్షన్ అమలు చేయబడటంతోపాటు ఎలాంటి ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనుమతులు లేవన్నారు.

# ఎమ్మెల్యే పల్లాపై కేసునమోదు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై జనగామ పోలీసులు కేసునమోదు చేశారు. సోమవారం పోలీసుల సమాచారం మేరకు గతేడాది నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్‌కేంద్రంలోకి పార్టీ కండువాతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చి ఓటర్లను మభ్యపెట్టారంటూ కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జనగామ టౌన్, జూన్ 3 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ఉన్నత పాఠశాల ఎస్ఎస్‌సీ 1986–87బ్యాచ్‌కు సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా సమ్మేళనం జరుపుకున్నారు. స్థానిక ఓంసాయి గార్డెన్స్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని గత స్మృతులు గుర్తుచేసుకున్నారు. చిన్నానాటి జ్ఞాపకాలను తలచుకొని ఆనందం వ్యక్తంచేసుకున్నారు. అనంతరం పూర్వం వారికి బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎల్.శ్రీధర్, నరేందర్, అప్సర్, రామలింగారెడ్డి, అశోక్, సత్య, తదితరులు పాల్గొన్నారు.

# రెన్యువల్ చేసుకున్న రైతులకు కూడా ఋణమాఫీ వర్తిస్తుంది

**పెనుబల్లి, జూన్ 03, ప్రభాతవార్త**
అన్ని బ్యాంకుల్లో కల్లా అత్యుత్తమ డిపాజిట్లు వడ్డీ రేటు చెల్లించేది కేవలం ఏపిజివిబి శాఖ మాత్రమేనని రీజనల్ మేనేజర్ రియాజ్ అన్నారు. సోమవారం ఏపిజివిబి పెనుబల్లి శాఖ నూతన భవనంను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన ఖాతాదారులు, రైతులతో మాట్లాడుతూ ఏపిజివిబి శాఖలో అత్యుత్తమైన సేవలు ఉన్నాయని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల ఋణమాఫీ రెన్యువల్ చేసుకున్న రైతులకు కూడా వర్తిస్తుందని, అందులో ఎటువంటి అపోహలు లేవన్నారు. ప్రతి ఖాతాదారుడు సకాలంలో రైతు ఋణాలను రెన్యువల్ చేయించుకోవడం ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అందించే రాయితీ పొందవచ్చునన్నారు. అధిక శాతం వడ్డి రేటును అందించే ఏకైక బ్యాంక్ ఏపిజివిబి అని, రైతులకు, ఖాతాదారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉత్సాహమైన యువకులు, డైరీ ఫారాలు, డాక్టర్లు హార్వెస్టర్లు లోన్లు పొందవచ్చని, పెట్రోల్ బంకులకు, విద్యాభివృద్ధికి ఈ బ్యాంకు సేవలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఇంటి ఋణాలు అతి తక్కువ వడ్డీ రేట్లు ఉంటాయని, ప్రస్తుతం పెనుబల్లి శాఖ వంద కోట్ల టర్నోవర్ నడుస్తుందని అన్నారు. పలు రకాల ఇన్సూరెన్స్‌లో ఖాతాదారులకు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఖాతాదారులు, ఇన్సూరెన్స్‌లు చేయించుకోకపోతే వెంటనే సంబంధిత బ్యాంకులో కలిసి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. వెయ్యి రూపాయలు చెల్లించినట్లయితే రూ. 20 లక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలకు అత్యధికంగా ఋణాలు అందించే బ్యాంకుగా పెనుబల్లి శాఖకు మంచి పేరుందన్నారు. ఇప్పటివరకు సహాయ సహకారాలు అందించినట్లే భవిష్యత్తులో కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలని బ్యాంకు భవిష్యత్తులో 150 కోట్ల టర్నోవర్ వరకు ఎదిగేలా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ అన్సర్, ఫీల్డ్ ఆఫీసర్ పృధ్వి, పిఓఐటి అనిల్, అకౌంటెంట్ హారిక, క్యాషియర్ వరలక్ష్మి, శ్రావణ లక్ష్మి, సిబ్బంది రాంబాబు, బ్యాంక్ మిత్రలు, గ్రామ దీపికలు, రైతులు సూరపురెడ్డి బాపిరెడ్డి, శరత్, చీకటి రామారావు, దొడ్డపనేని రవికుమార్, కోటేశ్వరరావు, వంగా దాము, రమేష్, మేకతొట్టి కాంతయ్య, భుక్యా ప్రసాద్, చింతనిప్పు శ్రీనివాసరావు, మేడా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ముగిసిన తరువాత ర్యాలీలు, సభలకు అనుమతిలేదు



**తరిగొప్పుల, జూన్ 3 ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ కౌంటింగ్ పూర్తయిన తరువాత ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, సభలకు అనుమతి లేదని ఎస్ఐ అయ్యల శ్వేత సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఎన్నికల నియమావళి కాదని ఉల్లంఘించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. మండల పరిధిలో 144సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరూకూడా గుంపులు గుంపులుగా తిరగకూడదని ప్రజలు సహకరించాలని ఈసందర్భంగా తెలిపారు.

## నేటి నుంచి మద్యం షాపులు, విజయోత్సవాలు బంద్

***కల్లూరు, జూన్ 03, ప్రభాతవార్త***
పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కారణంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుంచి రెండు రోజుల పాటు మద్యం షాప్‌లు మూసివేసి ఉంటాయని, అలాగే విజయోత్సవ ర్యాలీలు, టపాసులు పేల్చుడానికి అనుమతులు లేవని కల్లూరు ఎస్సై షాకీర్ తెలిపారు. స్థానిక పరిస్థితులు, శాంతిభద్రతల దృష్ట్యా అధికారుల ఆదేశాల మేరకు మద్యం షాప్‌లు మూసివేయడం జరుగుతుందని కావున ప్రజలందరూ సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## ప్రజాకవి వీరబాబుకు ఎన్‌టి.ఆర్ విశిష్ట పురస్కారం

**నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్తః**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఇటీవల హైదరాబాద్ లోని రామానుజ కళా మందిరం నందు ఆర్.కే.కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో అనాసాగరం గ్రామంకు చెందిన మాజీ సర్పంచ్ ప్రజాకవి, గాయకుడు చిలకబత్తిన వీరబాబుకు ఎన్.టి.ఆర్ విశిష్ట పురస్కారం అవార్డును అందచేసారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వివిద రంగాలలో విశిష్టమైన సేవలను అందిస్తున్న ప్రముఖులకు ఆర్.కే.కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు అవార్డులను అందచేస్తుంటారు. దీంట్లో భాగంగానే ప్రజాకవి, గాయకుడు చిలకబత్తిన వీరబాబుకు ఎన్.టి.ఆర్ విశిష్ట పురస్కారం అవార్డు దక్కింది. గతంలో ప్రజాకవి, గాయకుడు చిలకబత్తిన వీరబాబు అనేక కళా, సాంస్కృతిక సంస్థల నుంచి పలు అవార్డులు, బిరుదులు పొందారు. అబ్దుల్‌కలామ్ అవార్డు, నంది అవార్డు, ఇండియన్ పవర్ ఐకాన్ అవార్డు, డాక్టర్ అక్కినేని అవార్డు, మధురకవి అవార్డులు లభించాయి. పలువురు ప్రముఖుల నుంచి చిలకబత్తిన వీరబాబు అనేక ప్రశంసలు పొందారు. స్వర్గీయ ఎన్.టి.రామారావు శతజయంతి సందర్భంగా చిలకబత్తిన వీరబాబుకు ఎన్.టి.ఆర్ విశిష్ట పురస్కారం అవార్డు లభించడం పట్ల అనాసాగరం గ్రామస్తులు, పలువురు ప్రముఖులు, స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

# మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న గీతాంజలి స్కూల్ చైర్మన్

ఖానాపురం, జూన్ 3, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో తమ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఏమైతే మాకేంటి అనుకునే ఈ రోజుల్లో తన స్కూల్లో చదువుతున్న విద్యార్థుల చదువు ఎట్టి పరిస్థితిలో ఆగిపోకూడదని ఆలోచించే వ్యక్తి గీతాంజలి పాఠశాలల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు. విద్యతోనే ఏదైనా సాధించగలమని నమ్మకంతోనే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యనందించాలనే లక్ష్యంతోనే కార్పొరేట్ విద్యనందించాలని చూస్తుంటారు. కాని పల్లెటూర్లలో ఉన్న తల్లిదండ్రులకు కార్పొరేట్ స్కూళ్లు అందుబాటులో లేకా చదివించే స్థోమత లేక నిరుత్సాహ పడుతున్న సమయంలో ప్రతి ఒక్కరికి కార్పొరేట్ విద్యను సామాన్య ప్రజలకు అందించడమే లక్ష్యంగా నర్సంపేట పట్టణంలో గీతాంజలి పాఠశాలలను స్థాపించి అందరికి అందుబాటులో ఉండే విధంగా విద్యనందిస్తున్న



వ్యక్తి వేములపల్లి సుబ్బారావు అన్నారు. ఏదైనా కారణం చేత కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినట్లయితే పిల్లల చదువులు, ఏకారణం చేత ఆగిపోవద్దనే ఉద్దేశంతో ఏ క్లాసు చదువుతున్న పిల్లలకైనా తమ స్కూళ్లలో పదో తరగతి వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత విద్యనందిస్తున్న గొప్ప మనసు కలిగిన వ్యక్తి గీతాంజలి పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు. ఇలాంటి వ్యక్తుల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన కొలిశెట్టి హరిప్రసాద్(37) వేములపల్లి సుబ్బారావుకు పూర్వ విద్యార్థి అనారోగ్య కారణాల వల్ల సోమవారం చనిపోగా నర్సంపేట పట్టణంలో గీతాంజలి డీజీ స్కూల్లో మూడో తరగతి తన కుమారునికి, ఆరో తరగతి చదువుతున్న తన కూతురికి పదో తరగతి వరకు ఉచిత విద్యనందిస్తానని అందరి సమక్షంలో తెలిపారు. వీళ్లకే కాకుండా పదుల సంఖ్యలో తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులందరికి ఉచిత విద్యనందిస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఇలాంటి వ్యక్తుల గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలాంటి వ్యక్తులకు ఆ భగవంతుడి అండదండలు కూడా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# నర్సంపేట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



నర్సంపేట సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్‌గా మణుగూరు సబ్ డివిజన్ నుండి బదిలీపై వచ్చిన శ్రీసుచేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్‌ని గనంగా స్వాగతించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్‌పోస్టుమాస్టర్ దార్ల రాజేందర్, కొత్తగూడ సబ్ పోస్టు మాస్టర్ రమేష్, పోస్టల్ అసిస్టెంట్స్ సురేష్, రాజన్, సురేష్, శాబుద్దిన్, సంపత్‌కుమార్, శ్రీకాంత్, కృష్ణ, కిషోర్, అనూష, నాగేందర్, రవి తదితర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుడి కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన మట్ట చిన్న వీరారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఇతని కుమార్తె సుజాత పరకాల పట్టణంలో బిఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. కాగా విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే సోమవారం చెన్నారావుపేటలోని మృతుడి దశ దిన కర్మకు హాజరై మరణించిన మట్ట చిన్న వీరారెడ్డి చిత్రపటం వద్ద పూలు జల్లి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేటకు చెందిన బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రాయుడు రవీందర్‌రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు రఫీ, పరకాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, పరకాల ఆత్మకూరు మండలాల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, లేతాకుల సంజీవరెడ్డి, పరకాల టౌన్ ఉపాధ్యక్షుడు నాగరాజు, కౌన్సిలర్లు నవీన్, మొగిళి, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# గాలివానకు బొప్పాయితోట నేలమట్టం

**-ఆదుకోవాలని రైతు వేడుకోలు**

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త



గాలివానకు బొప్పాయి తోట నేలమట్టమై రైతు నష్ట పోయిన సంఘటన చెన్నారావుపేటలో నెలకొంది. ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు ఓ మోస్తారు వర్షం కురియగా దానికి బలమైన గాలులు వీచాయి దీంతో చెన్నారావుపేట గ్రామానికి చెందిన కోరె రాకేష్‌కు సంబందించిన బొప్పాయి తోట నేలకొరిగిందన్నారు. ఎంతో ఏపుగా పెరిగి కాత చేతికందే దశలోనే చెట్లన్ని దెబ్బతిని పాడైపోయాయన్నారు. దీంతో వేలాది రూపాయల నష్టం వాటిల్లిందని రైతు పేర్కొన్నారు. కాగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని బాధిత రైతు పేర్కొన్నాడు. ఇలాంటి సమయంలో పంటభీమా పథకం ఎంతో ముఖ్యమన్నారు. గత ప్రభుత్వం పంటల భీమా అమలు చేసి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట బీమా పథకం అమలు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# జయముఖి కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త



స్థానిక జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించారు. ప్రముఖ కంపెనీ జెన్ ప్యాక్ట్ హైదరాబాద్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ని కళాశాల చివరి సంవత్సరం చదువుతున్న సుమారు 256 విద్యార్థులకు నిర్వహించగా మొదటి రౌండ్‌కి 103 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కంపెనీ సుమసింగ్ తెలియజేశారు. మూడు అంచెల పద్ధతి ఆన్లైన్ ఎక్సామ్, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ ద్వారా నియామకాలు జరిగాయని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఇమ్మడి శ్రీరామ్ టాస్క్ రీజినల్ హెడ్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ప్లేస్మెంట్ సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం దేవేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ సీహెచ్. వాహిణిదేవి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పీ.శ్రీనివాసరావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.శ్రీరామ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమాన

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త

బైండోవర్‌ను ఉల్లంఘించిన వ్యక్తికి జరిమాన విధించినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గొల్లబామతండా గ్రామశివారు అడ్డబాటతండాకు చెందిన భూక్య కీమ్యా అనే వ్యక్తి గతంలో నాటు సారా తయారీ దారులకు బెల్లం, పటిక సరఫరా చేసేవాడన్నారు. దీనిపై గతంలోనే సదరు వ్యక్తిని హెచ్చరించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. చట్టరీత్య బైండోవర్ అయిన వ్యక్తులు పద్ధతి మార్చుకోవాలని నిబంధనలు ఉల్లంఘించడం నేరమన్నారు. అలాంటిది కీమ్యా బైండోవర్ అయినప్పటికి తిరిగి నేరాలకు పాల్పడుతూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారన్నారు. ఇందుకు నిబంధనలు ఉల్లంఘించినందున అట్టి వ్యక్తికి రూపాయలు 50వేలు జరిమాన విధించడం జరిగిందన్నారు. ఎవరైనా బైండోవర్ అయిన వారు ఇలా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. అంతేగాక అక్రమంగా గుడుంబా బెల్లం, పటికల సరఫరా చేసినా పరోక్షంగా సహకరించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ప్రభుత్వ నియమాలు పాటించని మాస్టర్‌మైండ్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వ నియమాలు పాటించని మాస్టర్‌మైండ్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్కూల్ ఏబీఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అల్వాల నరేష్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గడ్డమీది బాలకృష్ణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దులు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని మాంటిస్సోరి స్కూల్ పేరుతో పాఠశాలను నిర్వహించాల్సిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం, మాస్టర్ మైండ్ పాఠశాల పేరుతో నర్సంపేట పట్టణంలోని మరి వివిధ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేసుకొని ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సంబంధిత విద్యాశాఖ అధికారికి గత వారం రోజుల క్రితం(ఎంఇవో)కు వినతిపత్రం ఇచ్చినప్పటికి కూడా స్పందించకుండా మాస్టర్ మైండ్ పాఠశాలతో ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ నియమాలను పాటించని మాస్టర్ మైండ్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారులు కోరారు.

# వర్షాలతో ఊపిరిపీల్చుకున్న ప్రజలు

చెన్నారావుపేట, జూన్ 3, ప్రభాతవార్త

కాగా రోజు రోజుకు ఎండ తీవ్రత పెరిగి వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఎంతో మంది వడదెబ్బకు సైతం గురయ్యారు. ఇలాంటి సమయంలో ఆదివారం రాత్రి మోస్తారుగా కురిసిన వర్షంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు. వేసవితాపం నుండి వర్షాలతో వాతావరణం చల్లబడటంతో బ్రతుకు జీవుడా అంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మరోవక్క రైతన్నలు ఖరీఫన పనులు మొదలు పెట్టేందుకు పంట పొలాల్లో నిమగ్నమయ్యారు. కాగా మండలంలో 52.8 మిల్లీ లీటర్ల వర్షాపాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హర్‌రావు,రేగొండ

# ప్రతిరోజు జరుగుతున్న లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన**

**న్యాయమూర్తి నారాయణ బాబు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జూన్ 08న జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా జరుగుతున్న డైలీ లోక్ అదాలత్ లను వినియోగించుకొని పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు సూచనలు చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ మరియు డైలీ లోక్ అదాలత్ లను పురస్కరించుకొని న్యాయవాదులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ...జిల్లాలోని నాలుగు కోర్టు ప్రాంగణాల్లో ప్రతీరోజు లోక్ అదాలత్




నిర్వహిస్తున్నామని న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కక్షిదారులను రాజీ కుదుర్చి కేసులను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని వంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు కే. జయరాం రెడ్డి, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు, అడిషనల్ పి.పి రఫీక్, న్యాయవాదులు సంగేమ్ రవీందర్, పరానంది సురేందర్, కాళిదాసు, మచ్చ వసంత, ఎం. రజనీకాంత్, న్యాయ సేవాధికారి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ ముగింపు ఉత్సవాలు

భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల ముగింపు కార్యక్రమంను భూపాలపల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జండాను మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, పార్టీ నాయకులు మేకల సంపత్‌కుమార్ ఎగురవేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పిలుపు మేరకు భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ముగింపు వేడుకలు నిర్వహించగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షత వహించగా మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, కళ్లేపు రఘుపతిరావు, బీబీ చారి, వజ్రమణి, బాలరాజు, బద్ది సమ్మయ్య, నూనే రాజు, మేకల రజిత, ముంజంపల్లి మురళీధర్, టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, వెల్దర్ కుమారస్వామి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితునికి జైలు శిక్ష

భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసు నమోదు కాగా నిందితుడైన పల్లపు నితిన్‌కు గౌరవ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఒక సంవత్సరం జైలు శిక్ష, 1000 జరిమానా విధించటం జరిగిందని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. 2021లో కేసు నమోదు కాగా అప్పటి ఎస్ఐ అభినవ్ సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టినందున నిందితునికి శిక్ష పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్‌రావు, డ్యూటి ఆఫీసర్ బొజ్జపల్లి శంకర్, కోర్టు డ్యూటి ఆఫీసర్ కళ్యాణి కేసు విచారణకు సహకరించారన్నారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన ఎస్ఐ అభినవ్‌తో పాటు ఇతర ఉద్యోగులను వారు అభినందించారు.

## రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఉపాధి కూలీ డబ్బులు చెల్లించాలి

**-ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి**

**-సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులను తక్షణమే చెల్లించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ అనుబంధ సంఘం జాతీయ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఆ సంఘ నాయకుడు సందర్శించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. ఉపాధి హామీపథకంలో కూలీ పనిచేస్తున్న కూలీలకు నాలుగైదు వారాల నుంచి డబ్బులు చెల్లించడం లేదని, పనిచేసిన ప్రదేశంలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన దుయ్యబట్టారు. రెండు, మూడు చోట్ల పనిచేస్తుంటే ఒకచోట మాత్రమే టెంట్లు వేసి చేతులు దులుపుకున్నారు. కూలీ చేసే ప్రదేశంలో మెడికల్, మంచినీరు తదితర సౌకర్యాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీ డబ్బులను వారం రోజులోపల చెల్లించాలని కూలీ పనులు 200 రోజులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి అరుణ, నాగమణి, రత్తమ్మ, జోగారావు, భద్రమ్మ, వెంకటనర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికేట్‌ల ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చర్ల మండలం వద్దిపేట గ్రామానికి చెందిన కుర్సం రమేష్ అనే వ్యక్తి గత నాలుగు రోజుల క్రితం చర్ల నుంచి ఆటోపై దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లికి వచ్చే గ్రామంలో ఆటోలో తమ కుటుంబసభ్యులకు చెందిన సర్టిఫికేట్‌లను వదిలి ఆటో దిగి వెళ్ళిపోయాడు. తమ కుటుంబసభ్యులకు చెందిన ఆధార్‌కార్డులు, కూతురుకు చెందిన స్టడీ సర్టిఫికేట్లు, కులధృవీకరణ పత్రం, తదితర సర్టిఫికేట్‌లు మర్చిపోయి వెళ్ళిపోవడంతో ఆ సర్టిఫికేట్ల కోసం గాలింపు చర్యలు చేపట్టిన దొరకలేదని విలేకర్ల ముందు ఆవేదన వ్యక్త పరిచారు. ఎవరికైనా వివరాలు కలిగిన సర్టిఫికేట్‌లు ఆచూకీ దొరికితే కింది ఫోన్ నెంబర్‌లు 8331873970 లేదా 9618170754 నెంబర్‌లను సంప్రదించి సమాచారం అందించాలని ఆ కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. ఎంతో విలువైన సర్టిఫికేట్లు ఆటోలో పోగొట్టుకున్నామని, మరలా అవి తిరిగి సంపాదించడం తమ కుటుంబానికి కష్టతరమైందని, ఎవరికైనా దొరికితే ఫోన్ నెంబర్‌లను సంప్రదించి ఆ కుటుంబసభ్యులకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రశాంతంగా సప్లమెంటరీ పరీక్షలు

భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సోమవారం పదవ తరగతి సప్లమెంటరీ తెలుగు పరీక్షా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 86 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 72 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించగా మున్సిపల్ శాఖ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించగా, వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యేందుకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం కోసం గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## రాష్ట్ర అధ్యక్షులకు ఘన సన్మానం

భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త



తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్‌ను ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి కూచన కిషన్‌ప్రసాద్ శాలువా కప్పి సన్మానం చేశారు. చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకోవటం కోసం భూపాలపల్లి నియోజక వర్గంలోని శాయంపేటకు వచ్చిన వీరమోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.

## సీపీఐఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

భూపాలపల్లి, జూన్03, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 14, 15 తేదీలలో నిర్వహించటం జరుగుతుందని జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో రెండు రోజులు పాటు జరిగే శిక్షణ తరగతులకు తమ వంతు విరాళాలు అందించి భవిష్యత్ కార్యచరణకు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నుండి ప్రతినిధులు హాజరు అవుతున్నట్లు వెల్లడించారు.

## కేయూ వీసీ రిజిస్ట్రార్లతో ఎంఓయూ చేసుకున్న కంపెనీ ప్రతినిధులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*



కేయూలోని జియాలజి విభాగం, బౌర్న్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ (యుఎస్ఎ బేస్డ్) కంపెనీ మధ్య పరస్పర అవగాహన అంగీకార ఒప్పందంను సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కేయూ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి, బౌర్న్‌టెక్ సీజీవో జి.యుగంధర్‌రెడ్డి పరస్పరం అంగీకార పత్రంపై సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో జియాలజీ విభాగాధిపతి ప్రొ. ఆర్.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ జీఐఎస్ అనుబంధ విభాగాలలో ప్రపంచ అత్యుత్తమ అభ్యాసాలను ప్రోత్సహించే సాంకేతిక శిక్షణ కార్యక్రమాలలో విద్యార్థులు, అధ్యాపకులను అభివృద్ధి చేయడానికి బౌర్న్‌టెక్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేస్తుందని తెలిపారు. బౌర్న్‌టెక్ విశ్వవిద్యాలయం యొక్క పాఠ్యాంశాలు, కంపెనీ అవసరాలకు అనుగుణంగా జీఐఎస్, అనుబంధ విభాగాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తూ వారి దీర్ఘకాలిక కెరీర్ అవకాశాల కోసం ఒక మార్గాన్ని అందిస్తుందన్నారు. జీఐఎస్ శిక్షణ కాలంలో బౌర్న్‌టెక్ థియరీ, ప్రాక్టికల్స్‌ను బోధించుటకు నిపుణులను విశ్వవిద్యాలయానికి అందిస్తుందని, శిక్షణ, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ఎంఎస్సీ జియాలజీ 3వ సెమిస్టర్‌తో ప్రారంభమై 4వ సెమిస్టర్ చివరి వరకు కొనసాగుతుందన్నారు. ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం సమయంలో విద్యార్థులకు రూ.7వేలు చెల్లించబడుతుందని, శిక్షణ కాలం పూర్తయిన తరువాత ఎమ్మెస్సీ జియాలజీ ఉత్తీర్ణులైన, మెరుగైన విద్యార్థులను కంపెనీ కార్యకలాపాల నిమిత్తం నియమించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో బౌర్న్‌టెక్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి చెందిన ప్రెసిడెంట్ సృజన గూడూరు, వి.వేణుగోపాల్, టి.బాలకోటేశ్వర్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా జియాలజి విభాగపు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక, ఎమ్మెస్సీ జియాలజీ విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.

## కేయూ అర్థశాస్త్ర ఆచార్యులు గుజ్జుల రాజయ్య మృతి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*



కేయూ అర్థశాస్త్ర విభాగం రిటైర్డు అర్థశాస్త్ర అధ్యాపకులు ఆచార్య గుజ్జుల రాజయ్య సోమవారం రోజు మృతిచెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి మృతిపట్ల కాకతీయ యూనివర్శిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సంఘీభావం తెలియచేశారు.

## ఈనెల 10నుంచి ఆర్ట్స్ కళాశాలలో తరగతులు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*

కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2024-25విద్యాసంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులకు ఈనెల 10వ తేదీనుంచి మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, అటెండెన్స్ లేని విద్యార్థులకు పరీక్షలకు అనుమతి ఇవ్వరని, విద్యార్థులు తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఈమేరకు కళాశాలలో నిర్వహించిన విభాగాల అధిపతుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు.

## ఆలిండియా ట్రైబల్ ఫోరం సదస్సును జయప్రదం చేయండి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

జూన్ 9న కొత్తగూడెంలో జరిగే ఆలిండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఆలిండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఈ ప్రచారంని ఉద్దేశించి ఆలిండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు కుంజ భ మాట్లాడుతూ.. ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర స్థాయి సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సున్నం శ్రీను, మడకం బుదేష్, కుంజరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అహ్లేహదీస్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రా చలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో గల మస్జిద్ ఏ మహమ్మదీయ ఆహ్లేహదీస్ నందు భద్రాచలం అహ్లాహదీస్ పట్టణ శాఖ నూతన కమిటీ సోమవారం  జిల్లా జామీయత్ అహ్లేహదీస్ కమిటీ పర్యవేక్షణలో ఎన్నికైంది. పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ ఖయ్యూమ్, కార్యదర్శిగా అబ్దుల్ రహీం, కోశాధికారిగా షేక్ ఆసిఫ్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీకు అహ్లేహదీస్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## గోదావరి నదిలో గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం గోదావరి నదిలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ మేరకు పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు తెలిపిన వివరాల ఈ విధంగా ఉన్నాయి. గోదావరి నదిలో ఓ వ్యక్తి విగతజీవిగా తేలియాడుతున్న దృశ్యాన్ని స్థానికులు గమనించి సమాచారం అందించగా .. ఘటన ప్రదేశానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలియజేశారు. మృతుడికి 30 సంవత్సరాల నుంచి 32 సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఛామనచ్ఛాయా శరీరం రంగు కలిగి, నలుపు జుట్టు కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. నలుపు కలర్ ప్యాంటు, బ్లూ కలర్ గడల చొక్కను ధరించి ఉన్నాడని తెలియజేశారు. మృతుడి తాలూకా కుటుంబసభ్యులు, బంధువులు, కావాల్సిన స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల స్థానిక పోలీసు స్టేషన్‌ను కానీ, 8712682106ను సంప్రదించాలని కోరారు.

## అందుబాటులో పచ్చిరొట్ట, జీలుగు విత్తనాలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

వ్యవసాయ శాఖ భద్రాచలం ద్వారా ప్రభుత్వం అందించే పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ .. పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగు విత్తనాలు 30 కేజీల బస్తా రూ.2790 ధర ఉండగా, ప్రభుత్వ రాయితీ రూ.1,670 తీసెయ్యగా రైతు వాటా కింద రూ.1,116లకే లభిస్తుందని అన్నారు. వీటిని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం భద్రాచలంలో రైతులకు రాయితీ కింద పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎకరానికి 10 కిలోల చొప్పున మూడు ఎకరాలకు బస్తా ఉపయోగపడ ుతుందని, పచ్చి రొట్ట విత్తనాల వలన భూసారం పెరిగి నత్రజని లభ్యత సూక్ష్మపోషకాలు, భూసారం పెరుగుతోందని అన్నారు. ఏఈవో బీ.జ్యోతి, రెవెన్యూ డీ.టీ, అగ్రోస్ షాపు యజమాని పవన్, ఎల్.వెంకటేశ్వర్లు, రైతు నర్రా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పాలీసెట్‌లో సత్తాచాటిన ఎక్స్‌లెంట్ విద్యార్థులు

### రాష్ట్ర స్థాయిలో 5వ, 772వ ర్యాంకులు కైవసం

*పినపాక, జూన్ 03, ప్రభాతవార్త*

పాలీసెట్-2024 ఎంట్రన్స్ ఫలితాల్లో మండల పరిధిలోని ఎక్సలెంట్ బాషా హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఉప్పాకగ్రామానికి చెందిన సుశాంత్ రాష్ట్రాయిలో 5వ ర్యాంకు, రాజుపేటకు చెందిన ఎన్.రాంచరణ్ 772 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో వరుసగా ఎక్సలెంట్ బాషా హైస్కూల్ ఎన్నో విజయాలు సొంతం చేసుకుంటుందని, విద్యార్థులకు కాన్సప్టె ఆధారంగా పాఠాలు బోధిస్తున్నట్టు డైరెక్టర్ బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలుపుతూ సత్కరించింది. విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు వచ్చినందుకు సంతోషంగా ఉందని, సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, కరస్పాడెంట్ ఎండి.ఖాదర్, డైరెక్టర్లు ఎండి యాకూబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ప్రారంభమైన పది సప్లమెంటరీ పరీక్షలు

*మహబూబాబాద్,జూన్3,ప్రభాతవార్త*



జిల్లాలో పదొవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష సెంటర్‌లను సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి రోజు తెలుగు పరీక్షలో 44మందికి గాను 39మంది హాజరు కాగా 5గురు గైర్హాజరైనట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 63మందికి గాను 47మంది హాజరయ్యారని 16మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 107మంది విద్యార్థులకు గాను 86మంది హాజరయ్యారని 21మంది గైర్హాజరైయ్యారన్నారు. నేడు అనగా మంగళవారం పరీక్ష నిర్వహించబడదని తిరిగి బుధవారం రోజున హింది పరీక్ష యదావిదిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎసిజిఈ మందుల శ్రీరాములు ఉన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే3,ప్రభాతవార్త*



వర్షాకాలం సమీపిస్తుండడంతో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని రామచంద్రాపురం-2 సబ్‌సెంటర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్సిడి స్క్రీనింగ్, ఫాలోఅప్, చికిత్స, ప్రైవేట్ కేసులను ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం, అభాకార్డు లింక్ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి వోబిలిశెట్టి రామకృష్ణ, సిస్టర్లు విజయకుమారి, సుమలత, ఆశా వర్కర్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ వీడియో ఆవిష్కరణ

### -మంత్రి పొన్నం ప్రభాకర్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 3 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ నేపథ్యంపై హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా వీడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ ఆచార్య మంద అశోక్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ఉద్యమ నేపథ్యంపై తీసిన ఈ వీడియో చాలా అద్భుతంగా ఉందని, అన్ని విషయాలను పొందుపర్చారని తెలిపారు. ఆచార్య మంద అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వానికి సంబంధించిన విషయాలను క్రోడీకరించి వీడియోలో వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు వలిగొండ నరసింహులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం



నెల్లికుదురు, జూన్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024..25 విద్యాసంవత్సరంనకు గాను విద్యార్థుల నుండి నూతన అడ్మిషన్ల కొరకు ఆహ్వానం కోరుతున్నట్లు కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బంటు కవిరాజ్ ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... కళాశాలలో మొదటి సంవత్సరానికిగాను ఎంపిసి, బైపిసి తెలుగు/ఆంగ్ల మాధ్యమాలు, సిఈసి, హెచ్ఈసి తెలుగు మీడియం, వోకేషనల్ గ్రూపుల్లో డైరీ, సెరికల్చర్, ఈటిటి గ్రూపుల్లో అడ్మిషన్లు తీసుకోనున్నట్లు తెలిపారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు కళాశాల నుండి ఉచిత పాఠ్యపుస్తకాలు,స్కాలర్ షిఫ్, బస్‌పాస్, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహకం,ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహణ, అధునాతన లాబోరేటరి, సుదీర్ఘ అనుభవం కలిగి అధ్యాపక బృందంచే విద్యాబోధన, స్టడీ అవర్సు నిర్వాహణ,వారంతపు స్లిప్ టెస్టులతోపాటు చదువులో వెనుకపడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, మీ పిల్లల ఉజ్వల భవిషత్కై తమ కళాశాలలో ఏలాంటి అడ్మిషన్ ఫీజులేని అడ్మిషన్లకై ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తల్లితండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, మహేందర్, సతీష్, యాకన్న, సుభాషిణలతోపాటు అధ్యాపకేతర బృందం గౌరిశంకర్, లక్ష్మన్, మంగమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



చిన్నగూడూరు, జూన్3, ప్రభాతవార్త

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన గుగులోతు రవి అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా ఐదు సంవత్సరాల క్రితం అతని భార్య కూడా మరణించింది. దీంతో రవి కుమారుడు రవికిరణ్ అనాధగా మారడంతో గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దాసరి రాజు, ఉపాధ్యక్షుడు సాయి, ఉప్పలయ్య, సురేష్, యాకన్న, మురళి, వినోద్, రవి, గంగరాజు, నరేష్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి పండుగ

తొర్రూరు,జూన్ 03,ప్రభాతవార్త

యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లి పండుగ పట్టణంలో వైభవంగా నిర్వహించారు.పట్టణ శివారులోని గంగమ్మ తల్లి లింగమంతుల స్వామి



ఆలయంలో యాదవ కులస్తులు యాదవులు కుటుంబసమేతంగా పండుగకు తరలిరాగా,యాదవ సోదరులు డప్పు వాయిద్యాలతో కాళ్లకు గజ్జెలు కట్టి ఊరేగుతూ సందడి చేశారు.పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి నూతన వస్త్రాలు ధరించి బోనాలు ఎత్తుకొని గంగమ్మ తల్లి దేవతకు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.యాదవ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి బోనాలు,ముద్రపోలు,యాటలు నైవేద్యంగా సర్పించారు.రియాల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ గంగమ్మ పండగ సందర్భంగా ఆలయంలో రూ.150 లక్షలతో గ్రానైట్ వేయించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు గుడికి కావలసిన గ్రానైట్ సౌకర్య ఏర్పాటు చేసిన రాజేందర్ యాదవ్‌ను యాదవ కులస్తులు మహిళలు ప్రశంసించారు.యాదవ కుల పెద్దలు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల బొమ్మనబోయిన వెంకన్న యాదవ్,మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్,యాదవ కుల ప్రతినిధులు బనసబోయిన రాజేష్ యాదవ్,ఎనుగంటి నరేష్,బొమ్మన బోయిన రాజు,బొమ్మనబోయిన సంపత్,బొమ్మన బోయిన (బట్టల మేక) రాజు,సర్వి నాగరాజు,యాదవ పూజారి తండా రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై నీటి నిల్వతో వాహనదారుల ఇక్కట్లు



చిన్నగూడూరు,జూన్3,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆకేరువాగు బ్రిడ్జిపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే వాహనాలు నీటిలో జారీ కిందపడే ప్రమాదం ఉంది. బ్రిడ్జిపై ఉన్న వర్షపు నీటిని తొలగించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఇంటి నెంబర్ కేటాయింపుపై గ్రీవన్‌సెల్‌లో ఫిర్యాదు

ఇనుగుర్తి, జూన్ 3, ప్రభాతవార్త

గ్రామానికి చెందిన అధికారి అడ్డగోలుగా ఇంటి నెంబర్ కేటాయింపుపై చేశాడని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవన్‌సెల్‌లో ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే....మండల కేంద్రానికి చెందిన బాధితుడు కొనతం సోమయ్య తండ్రి అబ్బయ్య గత 20సంవత్సరాల నుండి 1..118/బి/1 నెంబర్ కల ఇంటిలో నివసిస్తూ ఉండగా, ఇదే గ్రామానికి చెందిన కొనతం సుధాకర్ తండ్రి లచ్చయ్యపై నెంబర్ గల ఇంటిని అప్పటి పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తనపేరు మీద చేయించుకున్నట్లు గ్రీవన్‌సెల్‌లో ఫిర్యాదు చేశామని, తన ఇంటిని తనకే చెందేవిధంగా ఇంటి నెంబర్ మార్చిన అధికారిపై చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని తెలిపారు.



# తెలంగాణలో బిఆర్ఎస్ సుపరిపాలన అందించింది

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జూన్ 3, ప్రభాతవార్త

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలన యావత్ దేశానికి నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల వివక్షకు,బహిష్కరణకు గురైన తెలంగాణకు కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసి స్వయం ప్రతిపత్తికలను సాకారం చేసిందన్నారు.నీళ్ళు, నిధులు, నియామకాలే ప్రధాన ఎజెండాగా సాగిన పోరాటంలో ఎందరో వీరులు అమరులయ్యారని పదేళ్ల క్రితం తెలంగాణ ప్రజలు ధైర్యంగా తలెత్తుకు రావడంతో ఆ కల సాకారమైందన్నారు.బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రానికి నిరంతరం విద్యుత్, ఇంటింటికి తాగునీరు,పంటలకు పుష్కలంగా సాగునీరు అందాయన్నారు.కేసీఆర్ పాలనలో గ్రామాలకు పట్టణాలు,నగరాల హోదా వచ్చి అనూహ్య ప్రగతిని సాధించిందన్నారు.విశాలమైన రోడ్లు, డంపింగ్ యార్డులు, గ్రామీణ ప్రగతి ఉద్యావనాలు, వైకుంఠ ధామాలు గ్రామాల్లో కూడా ఎంతో అభివృద్ధి చెందాయని చెప్పారు.ప్రస్తుత ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమం,ప్రగతిని కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కబడ్డీ మండల అసోసియేషన్ కార్యదర్శిగా గణేష్

ఇనుగుర్తి, జూన్ 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన గాదుదలు గణేష్ ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మూడ్ బాలుచౌహాన్ ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన నియమకానికి సహాకరించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సురేష్,రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కల్లూరు, జూన్ 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013–2014 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పలు జిల్లాలు, రాష్ట్రాలలో ఉన్న పలు హోదాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో ఉన్న వారందరూ సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులపల్లిలో ఏకమై తమ తమ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నెమరు వేసుకున్నారు. అనంతరం గురువులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికతో సంతోషంగా గడిపారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు కావేరి కృష్ణయ్య, మల్లికార్జునరావు, సాంబశివరావు, సాధిఖ్ అలి, రియాజుద్దీన్‌లతో పాటు విద్యార్థులు ఒరుగంటి సురేష్, పుల్లారెడ్డి, మురళీ, వంశీ, అనూష, రూప్సీ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన పది సప్లమెంటరీ పరీక్షలు

కల్లూరు, జూన్ 03, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి 12వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం గం. 9.30 నుండి గం. 12.30 వరకు జరుగుతున్నట్లు నిర్వాహకులు దామోదర ప్రసాద్, పాకాల రమేష్‌లు తెలిపారు.

కల్లూరు పాత సమితి కేంద్రం పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఏన్కూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలకు పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. దీనికి గాను పదిమంది సిట్టింగ్ స్క్వాడ్ 144 సెక్షన్ అమలు తదితర నిబంధనలతో ఈ పరీక్షలు జరుగుతున్నట్లు వివరించారు.

# ప్రెషర్ బాంబు పేలి వ్యక్తి మృతి

## పోలీసులే టార్గెట్‌గా మందు పాత్రలు

*వాజేడు, జూన్ 03 ,(ప్రభాతవార్త):*

పోలీసులే టార్గెట్‌గా అమర్చిన మందుపాత్ర పేలి ఓ అమాయకుడు బలైన ఘటన ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా, వాజేడు మండల పరిధిలోని జగన్నాథపురంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే .... వాజేడు మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు (55), ఇల్లెందుల రమేష్, ఇల్లందుల ఫకీర్, ఇల్లెందుల పొల్లున, అరికెళ్ల లక్ష్మయ్య ఈ ఐదుగురు కలిసి సోమవారం ఉదయం వంట చెరుకు తెచ్చుకునేందుకు కొంగాల గ్రామానికి ఆనుకొని వున్న గుట్టపైకి వెళ్లారు. గుట్టపైకి వెళ్తున్న సమయంలో దారిలో అమర్చిన ప్రెషర్ బాంబు పేలి ఇల్లెందుల ఏసు సుమారు 50 అడుగులు ఎత్తు గాలిలోకి ఎగిరి బండరాళ్లపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రెషర్ బాంబు పేలిన శబ్దానికి మిగతావారు పరుగులు తీశారు. సంఘటనా స్థలం వద్ద ఇంకా ఏమైనా ల్యాండ్ మైన్లు ఉండొచ్చు అన్న అనుమానంతో సంఘటన స్థలానికి రాలేమని ఏసు కుటుంబ సభ్యులు నిరాకరించడంతో ఏసు మృతదేహాన్ని గుట్టపై నుండి ఏసుతో వెళ్లిన మిగతా నలుగురు కిందికి



తీసుకురావడం జరిగింది. ఎన్నడూ లేని విధంగా ప్రెషర్ బాంబ్ పేలిన శబ్దానికి చుట్టు పక్కల గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వంట చెరకు తెచ్చేందుకు అడవికి వెళ్లిన ఏసు ఇలా విగత జీవిగా ఇంటికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యుల రోధన పలువురిని కలిచివేసింది. అనంతరం పోలీసులు ఏసు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏటూర్‌నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు ధర్యాప్తు చేపట్టారు.

# మూలమలుపులు,రోడ్డు పక్కన బావులతో ప్రమాదకరం

*నడికూడ,(ప్రభాతవార్త):*





నడికూడ మండల పరిదిలో పలు చోట్ల మూలమలుపులు,రోడ్డు పక్కనే ఉన్న బావులు ప్రమాదకరంగా ఉన్నాయి.కొన్ని చోట్ల వాహనదారులు గమనించకపోయినా,వాహనాలు అదుపుతప్పినా ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉన్నది.సంబందిత అధికారుల నిర్లక్షంతోనే ప్రమాదకరంగా మారాయని పలువురు ఆరోపి స్తున్నారు.వ మూల మలుపుల్లో,రోడ్డు పక్కనే ఉన్న బావుల వలన ప్రమాదాలు జరిగి మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి.రోడ్డు పక్కన బావులను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు జరుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని చర్లపల్లి నుండి చౌటుపర్తికి వెళ్లే దారిలో మూలమలుపులతో పాటు పక్కనే ఉన్న బావి ప్రమాదకరంగా ఉంది.వాహనదారులు ఏ కొంచెం అదుపు తప్పినా అందులో పడిపోయే ప్రమాదం ఉన్నది.అక్కడ పెద్ద బొంద తవ్వి అందులో బావి ఉండడంతో అది ప్రమాదకరంగా కనపడుతుంది.అక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను ప్రయాణీకులు చూడకపోయినా,నిర్లక్ష్యంగా ప్రయాణం చేసినా అక్కడున్న బొందలో పడిపోయే అవకాశాలు ఉన్నాయి.రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న బావులకు రక్షణ గోడలు ఏర్పాటు చేసినా నాడుదే కరువయ్యారని పలువురు వాపోతున్నారు.సంబందిత అధికారులు నివారణ చర్యలపై పట్టింపు చేయడం లేదని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు మండలంలోని చౌటుపర్తి నుండి చర్లపల్లికి వెళ్లే దారిలో కట్టపై బీటి బిటి రోడ్డు కొత్తగా వేయడం జరిగింది.కట్ట పక్కనే బావి ప్రమాదకరంగా ఉన్నా సంబందిత కాంట్రాక్టర్ రోడ్డు వేసేటపుడు బావికి రక్షణ గోడ నిర్మాణం చేయకుండా బీటి రోడ్డు వేయడంతో బావి దరులు కూలుతూ కట్ట ప్రమాదకరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.ఓ పక్క చెరువు,మరో పక్క ప్రమాదకరంగా కూలుతున్న బావి అక్కడి పరిస్థితి చూస్తే అత్యంత ప్రమాదకరంగా కనపడుతుంది.వాహనదారులు ఏ కొంచెం అజాగ్రత్తగా ఉన్నా చెరువులో గాని బావిలో గాని పడిపోయే అవకాశం ఉన్నది.రాత్రి పూట వాహనదారులు గమనించకపోతే చాలా ప్రమాదం సంబందిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా పనులు చేశారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.ఇవే కాకుండా మండల పరిదిలోని గ్రామాలకు వెళ్లే దారిలో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి.ఇప్పటికైనా అధికారులు రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న బావులను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్‌ఘాతంతో ఆవుపేయ మృతి

*మరిపెడ,జూన్3,(ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు ఆవుపేయకు విద్యుత్ తీగలు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని చింతలగడ్డతండ గ్రామపంచాయతీలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుని కథనం ప్రకారం తండాకు చెందిన బానోత్ రవి తనకున్న ఆవుపేయను మేతకోసం వదిలిపెట్టగా ఆవుపేయ మేస్తూ మేస్తూ పొలంగట్టు ప్రక్కన ట్రాన్స్‌ఫార్మర్ కిందకు ఉండడంతో ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. దీని విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల వేడుకలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతానని తెలిపారు. తెలంగాణ సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో ఉద్యమాల గడ్డ వరంగల్‌లో ప్రజల పక్షన పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అద్దె వాహన దారుల తిప్పలు

### నెలలు గడిచినా బిల్లులు చెల్లించని అధికారులు

### కుటుంబాలు రోడ్డు పడతాయన్న పట్టించుకోని బల్దియా

*పోచమ్మ మైదాన్, జూన్ 3, (ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థలో అధికారుల కోసం అద్దెకు కార్లు నడుపుతున్న వారు తమ కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. బల్దియాలో అద్దెకార్ల యజమానులకు గత నాలుగు నెలలుగా అద్దె వాహనాల బిల్లుల బకాయిలు చెల్లించకుండా తాత్సారం చేస్తోంది. ఉపాధి లేక అప్పు సప్పు చేసి అద్దె వాహనాలు కొని పెట్టిన కుటుంబాలు రోడ్డున పడి పస్తులు ఉండే దుర్భర పరిస్థితి గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో నెలకొంది. వివరాల్లోకి వెళ్లితే.. వరంగల్ మహానగర పాలక సంస్థలో అధికారుల కొరకు దాదాపు 35 వాహనాలకు పైగా టాక్స్ ప్లేటు వాహనాలు అద్దెకు నడుస్తున్నాయి. వివిధ విభాగాల అధికారుల నుండి మొదలుకుని బల్దియా కమిషనర్ దాకా టాక్స్‌ప్లేట్ వాహనాలు వాడుతున్నారు. ఒక్కో కారుకు నెలకు రూ.33వేల చొప్పున అద్దెకు తీసుకున్నారు. బల్దియాలో నిధులు ఉన్నా కూడా వారికి బిల్లులు చెల్లించడానికి మాత్రం ధైర్యం చాలడం లేదు. గత నాలుగు నెలలుగా బల్దియా అధికారులు బిల్లులు చెల్లించక పోయే సరికి అద్దె వాహనదారుల కుటుంబాలు పస్తులు ఉంటూ రోడ్డున పడతాయి అన్న కూడా అదే కార్లలో దర్జాగా తిరిగే అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఫిబ్రవరి నెలనుంచి బిల్లులు చెల్లించకుండా ఉండడంతో అద్దె వాహనాదారులు, డ్రైవర్లు వారి కుటుంబం పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏప్రిల్ 1న నుంచి మార్చి 30 వరకు వెహికల్ అనుమతి పత్రం రెన్యువల్ చేయాల్సి ఉండగా గత రెండు న ఎలల నుంచి వాహనాల అనుమతి పత్రాలు లేకుండానే నడుపుతున్నారు. ఆ వాహనాలను అన్ని విధాలుగా వాడుకుంటున్నా అధికారులు కూడా నోరు మెదపడం లేదు. ఇటీవల కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే బల్దియాలో అధికారులు టాక్స్ ప్లేట్ వాహనాలను మాత్రమే వాడాలని తమ సొంత వాహనాలను వాడుకుని బిల్లులు తీసుకుంటున్న వారిపై కమిషనర్ మండి పడ్డారు. ఇలాంటి క్రమంలో తమ పొట్ట కూటి కోసం అప్పులు తీసుకొచ్చి కార్లను కొని బల్దియాలో పెట్టిన వాహనాలకు గత నాలుగు నెలలుగా బిల్లులు చెల్లించకుండా అధికారులు ఎలాంటి చొరవ చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు వాహన యజమానులు బల్దియా అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. బల్దియా అధికారులు విధి నిర్వహణలో ఇన్స్పెక్షన్ ఉన్నపుడు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆ వాహనాలు వాడుకుని కార్మిక చట్టాలకు వ్యతిరేకండా వ్యవహరించడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఒక్కో అధికారికి రూల్స్ ప్రకారం రెండువేల కిలోమీటర్లు మాత్రమే తిరగాల్సి ఉంటుంది. కాని అధికారులు మాత్రం మూడు వేల కిలోమీటర్లకు పైగా వారి సొంత అవసరాలకే కాకుండా కుటుంబ అవసరాల కోసం వాహనాలను హైదరాబాద్‌లో ప్రయాణం కోసం ఉపయోగించే షేర్ ఆటోలా తిప్పుతూ అధికారులు యాజమానులకు, డ్రైవర్ల ఆరోగ్యం గుల్ల అయ్యేలా వారిని ముప్పు తిప్పలు పెడుతున్నారు. చివరకు ప్రభుత్వ సెలవు దినంలో కూడా డ్రైవర్ రావాలని కరష్యంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా బల్దియా కమిషర్ స్పందించి అద్దె వాహనాల బిల్లులు చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, వాహన బకాయి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని యాజమానులు కోరుతున్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

**చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల నీటి నిలువల సామర్థ్యాలపై నివేదికలు సత్వరమే సమర్పించాలి**



*ములుగు, ప్రభాతవార్త :*

ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు తీసుకున్నారు. వివిధ సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూ శాఖ సంబంధించినవి 02, పెండింగ్ బిల్లులకు సంబంధించినవి 04, ఉద్యోగాలకు సంబంధించినవి 03, ఇతర శాఖలకు సంబంధించినవి 04 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో మరమ్మతులు నివేదికలు వాటి ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం, పూర్తి నీటి నిల్వ సామర్థ్యం తదితర వివరాలు వెంటనే సమర్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు పంపిణీ చేసే బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు వచ్చే మూడు నెలలకు సరిపడే విధంగా డీలర్లు స్టాక్ నిల్వలు సిద్ధంగా ఉంచుకునే అధికారులు చూడాలని అన్నారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధులపై వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య, డిఎం సివిల్ సప్లై అధికారి రాంపతి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవి, డీఈఓ జి. పాణిని, డిసిఓ సర్దార్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుకు మూడంచెల భద్రత ఏర్పాటు

**- ఓట్ల లెక్కింపు కేంద్రాలను డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్లతో కలసి క్షేత్ర స్థాయిలో తనిఖీ**

**- జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్య**



*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నేడు జరగనున్న వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం ఏనుమాముల మారెనకట్ యార్డులో జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను డిసిసి రవీందర్, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి డిఆర్‌ఓ శ్రీనివాస్ లతో కలసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న ఆచరాత్మకమైన శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు సిబ్బంది, పోలీస్ బందోబస్తు మొత్తం 2500 మంది సిబ్బంది పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. 7 నియోజకవరానగలకు లెక్కింపు ప్రక్రియ జరుగనున్నందున టేబుల్స్ ఏర్పాటు, సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్స వర్లకు, రో ఇంచార్జిలకు నియోజకవర్గం వారిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రెండో విడత ర్యాండమేజేషన్ ద్వారా విధులు కేటాయించిన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 6 గంటలకు ఎన్నికల కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలో తుది ర్యాన్డ మైజేషన్ నిర్వహించి ఆయా కౌంటింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయిస్తామని ఆమె వివరించారు. రాజకీయ పార్టీలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నామని, గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, సిబ్బందిని ఎట్టి పరిస్థితిల్లో కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ రౌండ్ వారిగా ఎన్‌కోర్‌లో ఫలితాలు అప్లోడ్ చేయు విధంగా చర్యలు ఎన్‌కోర్ సిబ్బందికి, ఐటి సిబ్బందికి శిక్షణ ఇచ్చి సన్నద్ధం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# సాగుకు సన్నద్ధం

**మొదటి పేజి తరువాయి :**

వేసవిలో దంచికొట్టడంతో మండలంలోని బావులు, చెరువులు ఒట్టిపోయాయి. సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే జలకళ సంతరించుకోనున్నాయి. ఇప్పటికే రైతన్నలు ఏఏ పంటలు సాగుచేస్తారు..? ఎంత మేర విత్తనాలు, ఎరువులు అవసరమవుతాయి..? తదితర అంశాలతో వ్యవసాయ అధికారులు వానాకాలం సాగుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు.



వాతావరణ శాఖ జూన్ 4నుండి నైరుతి ఋతుపవనాలు వస్తాయని తెలుపడంతో దీనికి తోడు జూన్ 8న వచ్చే మృగశిర కార్తె తర్వాత వానలు కురుస్తాయని అన్నదాతల విశ్వాసం. దీంతో మండల వ్యాప్తంగా రైతన్నలు దుక్కులు దున్నుకొని సాగుకు సిద్ధంగా ఉంచుకుంటున్నారు. వేసవిలో భూములను దున్నడం వలన తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలో ఇంకి కొతకు గురికాకుండా ఉంటుంది. లోతు దుక్కులతో భూమి పై పొరలు కిందకు, కింది పొరలు పైకి తిరగబడి నెల సారవంతంగా మారుతుంది. ఇలా భూమిలో తేమశాంత పెరిగి భూసారం వృద్ధి, పురుగుల, తెగుళ్ల యాజమాన్యం, కలుపుమొక్కల నివారణ తదితర ప్రయోజనాలు చేకూరుతాయి. వేసవిలో దుక్కులు దున్నెముందు పశువుల పెంట, కంపోస్టు ఎరువు, రేగడి మట్టిని చల్లడం ద్వారా భూమి సారవంతమైన పంటల దిగుబడితో పాటు తేమశాతం పెరుగుతుంది. ఈ మేరకు రైతులు భూసారం పెరిగేలా వేసవి దుక్కులతో రైతన్నలు బిజిబిజిగా గడుపుతున్నారు. గతేడాది వర్షాలు సకాలంలో కురిసినా తెగుళ్ల, అధిక వర్షాల తదితర కారణాల వల్ల ఆశించినస్థాయిలో పంటల దిగుబడి రాలేదు. ఋతుపవనాలు ప్రవేశించిన వెంటనే వర్షాలు కురువడంతో ఆశాజనకంగా సాగు జరుగుతుందని రైతులు సంతోషించినా ఆ తర్వాత వెంటనే అధిక వర్షాలు కురువడంతో తెగుళ్ల తీవ్రమై పంటలు దెబ్బతిన్నాయి. మిరప, పత్తి చేళ్లలో భూసారం నిలువకపోవడంతో దిగుబడులు తగ్గాయి. తీరా పంట చేతికొచ్చిన తర్వాత వడగాళ్ల వానతో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాగా ఈ యేడాది పరిస్థితి మారు తుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని సాగునీరు పుష్క లంగా లభి స్తుందన్న గంపడంత ఆశతో రైతులు సాగుకు సిద్దమవు తున్నారు. బోరుబావుల కింద సాగుచేస్తున్న రైతులు విత్తనాలు వేసుకునేందుకు పొలాలను సిద్దం చేసు కుంటున్నారు.



# కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట బందోబస్తు

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



నేడు జిల్లాలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబందించిన కౌంటింగ్ ప్రక్రియకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్పి పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలీస్ అధికారులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండా లన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద గుంపులు గుంపులుగా ఉండ కూడదని 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అలజడి సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పి వెంట డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే

**మొదటి పేజి తరువాయి :**

దేశం మొత్తం ఎదురుచూస్తున్న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజు రానే




వచ్చింది. ఈ రోజు జరుగబోయే కౌంటింగ్‌లో అభ్యర్థుల భవితవ్యాలు తేలనున్నాయి. మహబూబాబాద్ పార్లమెంట్‌లో మాత్రం మూడు ప్రధాన పార్టీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. గత నెల 13వ తేదిన జరిగిన లోక్‌సభ ఎన్నిక జరుగగా అప్పటి నుండి అభ్యర్తులతో పాటు ఓటర్లు కూడా తీవ్ర ఉత్కంఠతో ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. విజయం ఎవర్ని వరిస్తుందోనని ఆయా పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. తామ పార్టీ అంటే తమ పార్టీనే గెలుస్తుందని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. లోలోపల మాత్రం ఉత్కంఠ నెలకొంది. మరికొన్ని గంటల్లో అభ్యర్థుల జాతకం తెలనుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకె ఓటర్లు మొగ్గుచూపారని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించు కుంటున్నారు. ఇదే విషయం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కూడా పాలకపార్టీకే ప్రజలు పట్టం కడుతారనే విశ్వాసం బలంగా ఉంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, జూన్ 3, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక



వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేశారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు పారితోశికం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టు కోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ దావఖానను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ వర్షాకాలంలో మన చుట్టు ఉన్న పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్‌నర్సు మంజుల, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్‌ఎంలు ప్రభావతి, సరస్వతి, రజిత, విజయలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.